News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :69 | ఖమ్మం | శనివారం, ఏప్రిల్ 27, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## నేను రాజీనామాతో వచ్చా..
# రేవంత్ ఎక్కడ?

మేధావుల చేతికి రాజీనామా లేఖ అందిస్తున్నా

ఆగస్టు 15లోగా రుణ మాఫీతోపాటు 6 గ్యారెంటీలను

ఈ సర్కారు అమలు చేస్తే..వాళ్లే స్పీకర్‌కు ఇవ్వొచ్చు: హరీశ్



న్యూస్ ఇండియా తెలుగు: రుణమాఫీపై సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో రాజీనామా పత్రం జేబులో పెట్టుకొని సిద్ధంగా ఉండాలంటూ సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఈ మేరకు శుక్రవారం రాజీనామా లేఖతో గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ శ్రేణులు భారీగా గన్‌పార్కు వద్దకు చేరుకోగా.. అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం జరిగింది. అనంతరం అమరువీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

వివరాలు 2లో..

## హరీశ్‌రావ్.. రాజీనామా
# సిద్ధంగా ఉంచుకో!

- పంద్రాగస్టులోగా రుణమాఫీ చేసి తీరుతాం
- ఒక్క ఏడాది కడుపు కట్టుకుంటే చాలు..
- బ్యాంకులకు ఎడమ చేత్తో చెల్లించేస్తాం
- ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు జరుగుతున్నాయి
- వాటిని సోషల్ మీడియా వారియర్స్ తిప్పికొట్టాలి
- ఇక్కడ కేసీఆర్‌ను ఓడించి సెమీఫైనల్‌లో గెలిచాం
- కేంద్రంలో నరేంద్ర మోదీని ఓడించడం ఫైనల్స్
- కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్‌తో రేవంత్
- మోదీ కాలనాగు లాంటోడు.. పగ పడతాడు
- రిజర్వేషన్లు పోవాలనుకుంటే బీజేపీకి ఓటేయండి
- జహీరాబాద్ జనజాతర సభలో సీఎం రేవంత్



న్యూస్ ఇండియా తెలుగు: సోషల్ మీడియా వారియర్స్‌తో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. మోసం చేయాలను కున్న ప్రతిసారీ హరీశ్‌రావుకు అమరవీరుల స్తూపమే గుర్తుకువస్తుందన్నారు. అమరవీరుల స్తూపాన్ని తన మోసానికి ముసుగులా హరీశ్‌రావు మార్చుకున్నారని విమర్శించారు. ఇన్నాళ్లుగా ఆయన ఎప్పుడైనా అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లారా? అని ప్రశ్నించారు. "హరీశ్‌రావు అతితెలివి ప్రదర్శిస్తున్నడు. చాంతాడంత లేఖను రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటున్నడు. తన మామ చెప్పిన సీస పద్యాన్నంతా లేఖలో రాసుకొచ్చిండు. రాజీనామా లేఖ అలా ఉండదు. స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా లేఖ లేకపోతే ఆ రాజీనామా చెల్లదు. ఆయన తెలివి మోకాళ్ల నుంచి అరికాళ్లలోకి జారినట్టుంది" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

**ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు..**

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. "అధికారంలో ఎవరున్నా ఫర్వాలేదు.. ఈయన పోతే చాలు అన్నకాడికి బీఆర్ఎస్ వాళ్లు వచ్చిన్రు. కేసీఆర్, కేటీఆర్‌కు మనల్ని చూస్తేనే ఒంటిపైన పాములు, జెర్రులు పారినట్లు, పాయింట్ పచ్చిగైనట్లు ఉన్నది. అందుకని వారు ఎవరితోనైనా కలుస్తరు. లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లు ఇస్తే.. ఏడాదిలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తదని కేటీఆర్ అంటున్నడు. ఎట్లొస్తది? ఇక్కడ మేమేమైనా అల్లాటప్పగ ఉన్నమా?" అంటూ రేవంత్ మండిపడ్డారు. సోషల్ మీడియా వారియర్లు అప్రమత్తంగా ఉండి ఈ కుట్రలను తిప్పికొట్టాలని సూచించారు. కేసీఆర్‌ను ఓడించడం సెమీ ఫైనల్ అయితే.. ఇప్పుడు మోదీని ఓడించడం ఫైనల్ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెసను ఎలాగైనా ఓడించాలని చూస్తున్న మోదీ, అమిత్‌షా.. కిరాయి మనుషులను పెట్టుకుని తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంపై, రిజర్వేషన్లపై బీజేపీ దాడులు చేస్తోందని, దీనికి మతాన్ని, ఏజెన్సీలనూ ఉపయోగించుకుంటోందని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ, బోనాల పండుగ నిర్వహించడం కల్వకుంట్ల కవిత నేర్పిందనట్లుగా వ్యవహరిస్తే.. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి నిర్వహించడం బండి సంజయ్, అరవింద్ నేర్పినట్లు వ్యవహరిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. భగవంతుడు గుడిలో ఉండాలి... భక్తి గుండెల్లో ఉండాలని పునరుద్ఘాటించారు. "బీజేపీ భావజాలం ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన భావజాలం. రిజర్వేషన్లు రద్దు చేయాలన్నది ఆర్ఎస్ఎస్ విధానం. ఆర్ఎస్ఎస్ తరహాలోనే దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రిజర్వేషన్లను రద్దు చేయాలన్నది బీజేపీ విధానం" అని రేవంత్ అన్నారు. మోదీ..

వివరాలు 2లో..

## బీజేపీ తెలంగాణకు అక్కరకు రాని చుట్టము



న్యూస్ ఇండియా తెలుగు: తెలంగాణకు ఒక్క నవోదయ స్కూల్, మెడికల్ కాలేజీ ఇవ్వని బీజేపీ ఎందుకు ఓటేయ్యాలని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్. మహబూబ్ నగర్ రోడ్ షోలో కేసీఆర్ పాల్గొన్నారు. పాలమూరు ప్రాజెక్టు జాతీయ హెూదా ఇవ్వని

వివరాలు 2లో..

## కేసీఆర్ తెలంగాణ ఆత్మ కాదు.. రాష్ట్రానికి పట్టిన శని



న్యూస్ ఇండియా తెలుగు: కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్. కాంగ్రెస్ అంటే ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అని.. బ్రిటీషోడు స్థాపించిన పార్టీ అంటూ హాట్ కామెంట్స్ చేశారు.

వివరాలు 2లో..

## కేసీఆర్, కేటీఆర్ శవ రాజకీయాలు చేస్తున్నారు..



న్యూస్ ఇండియా తెలుగు: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్, కేటీఆర్ లు శవరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలకు

వివరాలు 2లో..

## డైరెక్ట్‌గా చెబుతున్నా... వాళ్లను జైలుకు పంపిస్తా

- తనకు ఎక్కడ మంత్రి పదవి వస్తుందోనని బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారన్న ఎమ్మెల్యే
- బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శ
- కేసీఆర్ కుటుంబం, జగదీశ్ రెడ్డి జైలుకు పోక తప్పదన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

వివరాలు 2లో..



న్యూస్ ఇండియా తెలుగు: మంత్రి పదవి రావొద్దని బీఆర్ఎస్ నాయకులు దేవుడికి మొక్కుకోవాలని... ఎందుకంటే నాకు కనుక మంత్రి పదవి వస్తే మీరంతా జైలుకు వెళతారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరించారు. నేను డైరెక్ట్‌గా చెబుతున్నానని... నేను ఊరుకునే మనిషిని కాదన్నారు. అసలు తనకు ఎక్కడ మంత్రి పదవి వస్తుందోనని

## బుగ్గన నామినేషన్‌పై
# హైడ్రామా

- ఎట్టకేలకు మంత్రి బుగ్గన నామినేషన్ ను ఆమోదించిన ఆర్వో
- డోన్ నియోజకవర్గంలో వీడిన ఉత్కంఠ
- టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అభ్యంతరంతో బుగ్గన నామినేషన్ పెండింగ్
- సాయంత్రం లోపు ఆర్వోకు వివరాలు సమర్పించిన బుగ్గన న్యాయవాది
- చివరి నిమిషంలో బుగ్గన నామినేషన్ కు ఆమోదం



న్యూస్ ఇండియా తెలుగు: నంద్యాల జిల్లా డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నామినేషన్ కు ఎట్టకేలకు ఆమోదం లభించింది. బుగ్గన నామినేషన్ పై టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అభ్యంతరం తెలిపారు. బుగ్గన నామినేషన్ పత్రాల్లోని పలు కాలమ్స్ ఖాళీగా ఉన్నాయని కోట్ల ఆరోపించారు. ఈ నేపథ్యంలో, బుగ్గన నామినేషన్ ను రిటర్నింగ్ అధికారి పెండింగ్ లో పెట్టారు. ఈ సాయంత్రం లోపు పూర్తి వివరా లు సమర్పించాలని ఆర్వో బుగ్గన న్యాయవాదిని కోరారు. ఆర్వో కోరినట్టుగా బుగ్గన న్యాయవాది వివరాలు సమర్పించారు. ఈ నేప థ్యంలో, డోన్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చివరి నిమిషంలో మంత్రి బుగ్గన నామినేషన్ ను ఆమోదించారు. దాంతో ఉత్కంఠకు తెరపడింది.

## గతంలో నేను బెంగాల్ లో
# పుట్టి ఉంటాను



- పశ్చిమబెంగాల్ లోని మాల్దా జిల్లాలో బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ
- కాంగ్రెస్, టీఎంసీలు బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నాయన్న మోదీ
- అభివృద్ధి రూపంలో బెంగాల్ ప్రజల ప్రేమను తిరిగి ఇస్తానన్న ప్రధాని

వివరాలు 2లో..

## పాణహాని ఉందంటూ పోలీసులను ఆశ్రయించిన
# సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ!

- గతంలో ఓబుళాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డికి జైలుశిక్ష
- నాడు విచారణ అధికారిగా ఉన్న వీవీ లక్ష్మీనారాయణ
- తనను చంపేందుకు విశాఖపట్నంలో కుట్ర జరుగుతోందన్న లక్ష్మీనారాయణ
- విశాఖ సీపీకి లిఖితపూర్వక ఫిర్యాదు



వివరాలు 2లో..

# నేను రాజీనామాతో వచ్చా.. రేవంత్ ఎక్కడ?

- మొదటి పేజి తరువాయి

రేవంత్ సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా లేఖతో అమరుల స్థూపం వద్దకు వచ్చానన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని భావిస్తే సీఎంఎం కూడా గన్‌పార్క్ వద్దకు రావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సాక్షిగా.. మేధావుల చేతిలో తన రాజీనామా లేఖను పెడుతున్నానని, సీఎం కూడా తన రాజీనామాను మేధావుల చేతిలో పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోపు రుణమాఫీతోపాటు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను వారే స్పీకర్‌కు ఇవ్వొచ్చని అన్నారు. అమలు చేయకపోతే రేవంత్‌రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్, లేదా స్పీకర్‌కు ఇవ్వాలని సవాల్ విసిరారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియమ్మ మాట అంటూ హామీలిచ్చిన రేవంత్.. అధికారంలోకి వచ్చాక మోసం చేశారని దుయ్యబట్టారు. తాజాగా మరోసారి ఆగస్టు 15లోగా రుణమాఫీ అంటూ మాయ చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా బేషరతుగా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**అమరవీరుల స్థూపం వద్ద పసుపు నీరు చల్లి..**

హరీశ్‌రావు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నిరసన తెలిపారు. హరీశ్ రాకతో అమరవీరుల స్థూపం మలినమైందని పేర్కొంటూ పసుపు నీరు చల్లి శుద్ధి చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉద్యమ సమయంలో వందలాది మంది విద్యార్థుల మరణాలకు కారణమైన హరీశ్ అమరుల స్థూపం వద్దకు వచ్చి మలినం చేశారని దుయ్యబట్టారు. ఆగస్టు 15 లోగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చారని, దీనికి కట్టుబడి ఉంటారని స్పష్టం చేశారు. ఆ తర్వాత తానే బాధ్యత తీసుకుని హరీశ్ రాజీనామాను ఆమోదింపజేయిస్తానన్నారు.

## కేసీఆర్, కేటీఆర్ శవ రాజకీయాలు చేస్తున్నారు..

- మొదటి పేజి తరువాయి

అబీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని అన్నారు. తెలంగాణాలో చేనేత వృత్తిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తామని, ఆత్మహత్యలు వద్దు, కార్మికులు ముద్దు అనే నినాదంతో సమస్యల మీద పోరాధామనిస్త్రన్నారు.17 సంవత్సరాలుగా బీఆర్ఎస్ చేసిందేమీ లేదని అన్నారు.

చేనేత కార్మికుల సమస్యలపై చర్చించటానికి తానూ ఎక్కడైనా సిద్ధమని అన్నారు. బతుకమ్మ చీరల పెండింగ్ బిల్లులు 50కోట్లు విడుదల చేశామని అన్నారు. జీవో నంబర్ 1ద్వారా చేనేతలు నేసిన బట్టలు అమ్ముకునే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ వాదాన్ని అవహేళన చేశారని, కిషన్ రెడ్డికి సంస్కృతి తెలీదని, ఆయన మోడీ అపాయింట్ చేసిన వ్యక్తి అని మండి పడ్డారు. మోడీ దేశ సంపద అదానీ, అంబానీలకు దోచి పెడుతున్నారని, శవరాజకీయాలు చేస్తున్నారని అన్నారు పొన్నం ప్రభాకర్

## బీజేపీ తెలంగాణకు అక్కరకు రాని చుట్టము

- మొదటి పేజి తరువాయి

ఖాయమేనని చెప్పారు. మోదీవన్నీ పిట్టకథలు, కట్టు కథలని.. తెలంగాణకు ప్రధాని ఏమీ చేయలేదని మండిపడ్డారు. తెలంగాణ యువకులదేనని.. పనిచేసే వాళ్లకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు కేసీఆర్.

# కేసీఆర్ తెలంగాణ ఆత్మ కాదు.. రాష్ట్రానికి పట్టిన శని

- మొదటి పేజి తరువాయి

మహాత్మాగాంధీ అసలు సిసలైన గాంధీ అని.. ప్రస్తుతం కాంగ్రెస్ ను ఏలుతున్నది డూప్ గాంధీ కుటుంబమంటూ సంచలన కామెంట్స్ చేశారు. మానకొండూరులో ఎస్సీ మోర్చా సమ్మేళనం లో పాల్గొన్నారు బండి సంజయ్. బీజేపీ అంటే భారతీయ ఆత్మ అని తెలిపారు. కేసీఆర్ తెలంగాణ ఆత్మ కాదు.. రాష్ట్రానికి పట్టిన శని అని విమర్శించారు. దళితుల కోసం బీజేపీ పాటుపడుతుందన్నారు.అంబేద్కర్ ను అవమానించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు సంజయ్. జూన్ 4న బీఆర్ఎస్ కు పాతరేసి కాళోజీ మాటలను నిజం చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీ ఆస్తుల్లో 55 శాతం గుంజుకోవడం ఖాయమని ఆరోపించారు బండి సంజయ్.

# జగన్ పాలనలో అన్నీ మోసాలే

- మొదటి పేజి తరువాయి

రాలేదు. మనకు మాత్రం చేతిలో చిప్ప మిగిల్చాడు' అంటూ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటా సంక్రాంతికి జాబ్ కేలెండర్ ప్రకటిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్... ఐదేళ్లలో ప్రతి సంక్రాంతికి కోడి పందేలు వేయించడం మినహా ఒక్కసారి కూడా కేలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు. 'అమరావతిని భ్రమరావతి చేశారు. మూడు రాజధానులు అని మూడు ముక్కలాడారు. మెగా డీఎస్సీ అంటు దగా డీఎస్సీ ప్రకటించారు. ఎన్నికల ముందు నిద్రలేచి 6వేల టీచరు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఇదంతా జరిగేదా..? చచ్చేదా?' అంటూ షర్మిల దుయ్యబట్టారు.

**వైఎస్సార్ వారసుడైతే ఇలానే చేస్తాడా?**

'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ ఇక్కడకు వచ్చారు. చింతలపూడి ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చాడు. చింతలపూడి పథకం వైఎస్సార్ కల, ఆయన తనయుడిగా జగన్ ఏమీ చేయలేకపోయారు. ఈ ఐదేళ్లలో తట్టెడు మట్టి తీయలేదు. పోలవరం పూర్తి చేస్తానని జగన్ హామీ ఇచ్చాడు. చివరికి మనం కట్టేది కాదని చేతులేత్తేశాడు. వైఎస్సార్ వారసుడైతే ఇలానే చేస్తాడా?' అని నిలదీశారు. 'మద్యనిషేధం అన్న పెద్దమనిషి నాసిరకం మద్యం అమ్మకాలు జోరుగా సాగిస్తూ పేదల ప్రాణాలు హరిస్తున్నాడు. ఇందుకేనా వీరికి అధికారం ఇచ్చింది?' అంటూ మండిపడ్డారు. గతఎన్నికల ముందు తిరువూరు వచ్చిన జగన్.. సాగర్ కాల్వ నుంచి నియోజకవర్గంలోని 300 చెరువులకు నీరు మళ్లించి ప్రతి చెరువును రిజర్వాయరు చేస్తానని, ఎ.కొండూరు మండలంలో ఫ్లోరైడ్ బాధితులు అధికంగా ఉన్నారని, కిడ్నీ బాధితులకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు రిజర్వాయర్ నిర్మిస్తానని ఇచ్చిన హామీని నిలుపుకున్నాడా అని ప్రశ్నించారు. 'రాష్ట్రంలో వ్యవసాయాన్ని దండుగలా మార్చేశారు. పామాయిల్ పంటకు గిట్టుబాటు ధర అన్నాడు. కాకుంటే నష్టపరిహారం ఇస్తానన్నాడు. 2019లో పంట తక్కువ ధరకే అమ్మితే పరిహారమిస్తానని రైతులను మోసం చేశాడు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏమైంది? రూ.4వేల కోట్లతో పంట నష్టపరిహారం నిధి ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్క ఏడాదైనా రైతులకు రూపాయి కేటాయించారా?' అని విరుచుకుపడ్డారు. 'ఈ సీఎం ఐదేళ్లు మొద్దునిద్ర పోయాడా, గాడిదలు కాశాడా? ఎన్నికలు వచ్చేసరికి సిద్ధం అంటూ ప్రజల చెవుల్లో క్యాబేజీలు పెట్టేందుకొస్తున్నాడు' అని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని షర్మిల విజ్ఞప్తి చేశారు.

## గతంలో నేను బెంగాల్ లో పుట్టి ఉంటాను

గత జన్మలో తాను పశ్చిమ బెంగాల్ లో పుట్టి ఉంటానేమోనని, అందుకే మీరు చూపిస్తున్న ప్రేమానురాగాలకు సదా పాత్రుడనని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ శుక్రవారం పశ్చిమబెంగాల్ లోని మాల్దా జిల్లాలో నిర్వహించిన ఓ బహిరంగ సభలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ....కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నాయని, అందుకే ఆ రెండు పార్టీలు జతకట్టాయని విమర్శించారు. ఇక్కడికి మీరంతా భారీగా తరలిరావడంతో

ఈ ప్రదేశం చిన్నదైపోయిందని, మీకు కలిగిన అసౌకర్యానికి మన్నించాలని బహిరంగ సభకు వచ్చిన ప్రజలనుద్దేశించి కోరారు. మీ ప్రేమను అభివృద్ధి రూపంలో తిరిగి ఇస్తానని హామీనిచ్చారు. "మీరు నాపై చూపిస్తున్న ప్రేమను చూస్తుంటే గత జన్మలో నేనిక్కడ పుట్టానేమోనని లేదా వచ్చే జన్మలో ఇక్కడైనా పుడతానేమోనని అనిపిస్తోంది" అని మోదీ అన్నారు. ఇటీవల పశ్చిమ బెంగాల్ లోని కలకత్తా హైకోర్టు 26 వేల ఉద్యోగాలను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు టీఎంసీ అవినీతి రాజకీయాలకు పరాకాష్ఠ అని మోదీ అన్నారు. కుంభకోణాలకు టీఎంసీ పర్యాయపదంగా మారిందన్నారు. ఆ పార్టీ కుంభకోణాల్లో మునిగితేలుతుంటే బెంగాల్ లోని యువత ఉద్యోగాల్లేక రోడ్లమీద తిరుగుతున్నారని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. టీఎంసీ పార్టీ బెంగాల్ యువత భవిష్యత్తుతో ఆటలాడుకుంటుందని విమర్శించారు.

## పాణహాని ఉందంటూ పోలీసులను ఆశ్రయించిన సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ!

సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ విశాఖ నార్త్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అయితే, అనూహ్య రీతిలో ఆయన పోలీసులను ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది.

తనకు ప్రాణహాని ఉందంటూ లక్ష్మీనారాయణ విశాఖ పోలీస్ కమిషనర్ కు ఇవాళ ఫిర్యాదు చేశారు. తనను అంతమొందించేందుకు గాలి జనార్దన్ రెడ్డి అనుచరులు ప్రణాళిక రచించారని ఆరోపించినట్టు తెలుస్తోంది.గతంలో ఓబుళాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డి తదితరులు జైలుకు వెళ్లడం తెలిసిందే. అప్పుడు విచారణ అధికారిగా ఉన్నది లక్ష్మీనారాయణే. ఈ నేపథ్యంలో, ఇవాళ విశాఖ సీపీని కలిసిన లక్ష్మీనారాయణ... విశాఖలో తనను చంపేందుకు కుట్ర జరుగుతోందని లిఖితపూర్వక ఫిర్యాదు అందించారు.తనకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ మేరకు విశాఖ సీపీకి

## సిగ్గూ శరం లేకుండా ఇంకా చంద్రబాబు కాళ్లు పట్టుకుని తిరుగుతున్నాడు

సంబంధం లేకుండా ప్రతి ఒక్క అర్హుడికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదని ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో వర్ల రామయ్య, బుద్దా వెంకన్నకు కూడా సంక్షేమ పథకాలను అందించామని చెప్పారు. గతంలో టీడీపీ జెండా పట్టుకున్న వారికే పథకాలు ఇచ్చేవారని విమర్శించారు. జగన్ అందిస్తున్న పథకాల గురించి మాట్లాడే అర్హత కూడా చంద్రబాబుకు లేదని చెప్పారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, శ్రీలంక అయిందని చంద్రబాబు అన్నారని... చంద్రబాబు నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలేనని వెల్లంపల్లి విమర్శించారు. నిజం మాట్లాడితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం చంద్రబాబుకు ఉందని ఎద్దేవా చేశారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సిగ్గూ శరం లేకుండా పవన్ కల్యాణ్ ఇంకా చంద్రబాబు కాళ్లు పట్టుకుని తిరుగుతున్నాడని వెల్లంపల్లి అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ లను శాశ్వతంగా సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారడానికి చంద్రబాబే కారణమని అన్నారు.

## హరీశ్‌రావ్.. రాజీనామా సిద్ధంగా ఉంచుకో!

- మొదటి పేజి తరువాయి

బ్రిటిష్ విధానంతో దేశాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, ఇవాళ తెలంగాణ రాష్ట్రంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ అని వ్యాఖ్యానించారు.

**రిజర్వేషన్ల రద్దుకు కంకణం కట్టుకున్న బీజేపీ..**

రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రిజర్వేషన్లు తీసేయాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుందని, దానికి 2/3 మెజారిటీ ఉండాలని అన్నారు. అంటే దాదాపు 400 సీట్లు కావాలని, అందుకే బీజేపీ ఈసారి 400 సీట్లు అన్న నినాదాన్ని ఎత్తుకుందని పేర్కొన్నారు. రాజ్యాంగానికి సమూల మార్పులు తీసుకొచ్చి రిజర్వేషన్లను రద్దు చేయడానికి ఆ పార్టీ కంకణం కట్టుకుందని ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీల కుట్రలో భాగంగానే ఇది జరుగుతోందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేసి.. ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ అంబానీ, అదానీలకు పల్లీ బఠానీల కింద అమ్మేయాలన్న పెద్ద కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

## బ్రిటీషర్ల ఆచార వ్యవహారాలు పాటించేది ఎవరో ప్రజలకు తెలుసు

హైదరాబాద్ బీజేపీ మళ్లీ గెలిస్తే రిజర్వేషన్లు ఉండవని... రాజ్యాంగాన్ని మారుస్తుందని కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారం చేస్తోందని, అసలు బ్రిటిషర్ల ఆచార వ్యవహారాలను పాటించేది ఎవరో ప్రజలకు తెలుసునని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కాస్తా 'ఇటలీ నేషనల్ కాంగ్రెస్' పార్టీగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. దేశంలోని అన్ని సమస్యలకు మూల కారణం కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. అసలు దేశానికి పట్టిన దరిద్రం కాంగ్రెస్ అన్నారు. దేశానికి పట్టిన ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని ప్రజలు పదేళ్ల క్రితమే వదిలించుకున్నారని వ్యాఖ్యానించారు. బీజేపీ మళ్లీ వస్తే రిజర్వేషన్లు ఉండవని ప్రచారం చేయడం పిచ్చితనమే అన్నారు. కనీస పరిజ్ఞానం లేనివాళ్ళు రిజర్వేషన్లు రద్దవుతాయని మాట్లాడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మూ కశ్మీర్‌లో జిన్నా రాజ్యాంగాన్ని అమలు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు.

# మంత్రి పొంగులేటి తో కలిసి రఘురాం రెడ్డి పర్యటన

**సికె న్యూస్ ప్రతినిధి, ఖమ్మం రూరల్/ ఖమ్మం:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ముమ్మరంగా పర్యటించారు. పోలిశెట్టి గూడెంలో కోదండ శ్రీ రామాలయం, రాంక్యాతండాలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ట వేడుకలకు హాజరై.. ప్రత్యేక పూజలు చేశారు. హరిత గార్డెన్స్ లో కైకొండాయి గూడెం కు చెందిన నాగటి ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరై దీవించారు. శ్రీ లక్ష్మీ చంద్ర గార్డెన్స్ లో కొత్తకొండ కొండల్ రావు కుమార్తె, లక్ష్మీ గార్డెన్స్ లో గుండా దామోదర్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దానవాయిగూడెంలో చిన్నారి శుభకార్యానికి వెళ్లి దీవించారు.



## రాములోరికి మొక్కి..గంగమ్మ ను పూజించి..

● మల్లేపల్లిలో ఆలయాల ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగలేటి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి,కూసుమంచి:** మల్లేపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారామ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుల వేదాశీర్వచనం పొందారు. అనంతరం ఇదే గ్రామంలో గంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ వేడుక కు హాజరై.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి..మొక్కుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, మాజీ ఎంపీపీ జూకూరీ గోపాలరావు, నాయకులు నెల్లూరి భద్రయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, జొన్నలగడ్డ రవి, , రామ్మూర్తి నాయక్, హఫీజ్ ఉద్దీన్, కొప్పుల చంద్రశేఖర రావు, శ్రీనివాసరెడ్డి, తమ్మినేని నవీన్, సూర్య నారాయణ రెడ్డి, పెంద్ర అంజయ్య, సెట్ రామ్ నాయక్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 26:**ఆలేరు మండల టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య కుమారుని వివాహ వేడుకకు ఆలేరు మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు.ఆయన వెంట ఈ వివాహ వేడుకకు హాజరైన వారిలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,ప్రముఖ జర్నలిస్ట్ తిరునగరి శ్రీనివాస్, మాధవరెడ్డి,ఆలేరు మార్కెట్ మాజీ డైరెక్టర్ నర్సింహులు తదితరులు హాజరైనారు.

## ఓం సాయి కిరాణం షాప్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య....





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 26:**ఆలేరు బస్టాండ్ సమీపంలో ఓం సాయి కిరాణం షాప్ ను ముఖ్య అతిథులు ఆలేరు ఎమ్మెల్యే విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం నాడు ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమానికి ఆలేరు టౌన్ అధ్యక్షుడు ముఖ్య అతిథులుగా ఉపేందర్ రెడ్డి,సాగర్ రెడ్డ,ఉప్పలయ్య, సంపత్,ఆలేరు టౌన్ మత్స్యశాఖ అధ్యక్షుడు బరిగే శ్రీనివాస్,భాస్కర్,విజయ్,కుమార్,ఎండి బాబా,పామ అనిత ఓం సాయి కిరాణం ఈర్ల ప్రకాష్ శిరీష తదితరులు పాల్గొన్నారు..

## బలరాం నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి. -ఎమ్మెల్యే మురళి నాయక్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 26,** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ , మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్. బి.అర్.ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్ చందర్ రెడ్డి ,ప్రదీప్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ఆయిల్ పామ్ తోటల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



● జిల్లా ఉద్యానవన అధికారి జి.అన్నపూర్ణ



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 26:**వేసవిలో ఆయిల్ పామ్ తోటల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉద్యానవన అధికారి జి. అన్నపూర్ణ నేడు ఒక ప్రకటనలో రైతులను కోరారు.జిల్లాలో సుమారు 750 మంది రైతులు 3600 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తున్నారని,ఈ తోటల పట్ల రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుంటే చెట్లు వృద్ధి చెందుతాయని, వేసవిలో ఎక్కువ ఉష్ణోగ్రత్త ఉన్నందున నీటి విషయంలో యాజమాన్య పద్దతులు చేపట్టాలని, ఒకటి నుండి 3 సంవత్సరాల వయస్సు గల తోటలలో మూడు అడుగుల దూరంలో జనుము,పచ్చి రొట్ట ఎరువు పంటగా నాటుకోవాలని, అందువలన చెట్టుకు చల్లదనంతో పాటు ఎరువుగా కూడా ఉపయోగపడుతుందని, ప్రతి మొక్కకు ఇరువైపులా 40 లీటర్ల డిస్చార్జ్ అయ్యే మైక్రో జెట్లు అమర్చుకోవాలని, వేసవిలో చిన్నమొక్కలకు రోజూ సుమారు వంద నుండి 150 లీటర్ల నీరు అందించాలని, మూడేళ్లలోపు వయస్సున ఆయిల్పామ్ మొక్కలలోని పువ్వు గుత్తులు ప్రతి నెలా రెండు సార్లు తొలగించాలని, రైతులకు అందించిన డైరీలలో సూచించిన విధంగా పోషకాలను తప్పనిసరిగా మొక్కలకు అందించాలని, నీరు తక్కువ అయినా గానీ ఎట్టి పరిస్థితిలో చెట్టు మరణించదని, తిరిగి నీరు అందిస్తే కొత్త ఆకులు వేసి చిగురిస్తుందని,కావున రైతులు ఈ వేసవిలో తమ తోటలను జాగ్రత్తగా కాపాడుకోవాలని ఆమె అట్టి ప్రకటనలో కోరారు.

## మైనర్ బాలలను ఎన్నికల ప్రచారంలో ఉపయోగించే పార్టీలపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి-కొడారి వెంకటేష్.



బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 26:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో మైనర్ బాలలను ఉపయోగించే రాజకీయ పార్టీలపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు.ఈనెల 25 గురువారం సాయంత్రం భువనగిరి జిల్లా కేంద్రంలో,మాజీ ముఖ్యమంత్రి కే.సి. ఆర్ ఎన్నికల ప్రచారం ( రోడ్ షో ) లో మైనర్ బాలలను ఉపయోగించి ప్రచారం చేయడం చట్ట వ్యతిరేకమని,ఇట్టి విషయాన్ని కేంద్ర ఎన్నికల కమిషన్ కు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.మైనర్ బాలలను ఎన్నికల ప్రచారంలో ఉపయోగించే రాజకీయ పార్టీల గుర్తింపు ను ఎన్నికల కమిషన్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మైనర్ బాలలకు డబ్బుల ఆశచూపి, బహుమతుల ఆశచూపి, బాలలతో ఎన్నికల కరపత్రాలు పంపిణీ చేయించడం,జెండాలు పట్టించి ఊరేగింపు చేయించడం, పలానా గుర్తుకు ఓటు వేయండని ప్రచారం చేయించడం బాలల హక్కుల ఉల్లంఘన కింద భావించి ఆయా పార్టీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బాలల హక్కులను కాపాడుటకు, ప్రజలు,ప్రజాస్వామిక వాదులు, రాజకీయ నాయకులు,అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన కోరారు.

## ఈతకు వెళ్లి యువకుడు గల్లంతు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 26:**మఠంపల్లి మండలంలోని అల్లిపురం గ్రామ శివారులో ఉన్న ఓ రైతు వ్యవసాయ బావి కి 4గురు యువకులు ఈతకు వెళ్లగా అందులో ఒక్కరూ నీట మునిగిపోయాడని స్నేహితుల సమాచారం వివరాలకు వెళితే ఈ యువకులు కోదాడ ఓ ప్రయివేటు కళాశాలలో బి ఫార్మసీ చదువుతున్నారు.అందులో ఒక్కరూ ఆల్లిపురం గ్రామానికి చెందిన స్నేహితురాలు వివాహ ప్రధాన కార్యక్రమం నిన్న అనగా గురువారం జరిగింది.అట్టి వేడుకకు ఖమ్మం నకు చెందిన తోటి స్నేహితులు యువకులు ఆ వేడుకలో రాత్రి పాల్గొని మరుచటి ఉదయం అనగా ఈ రోజు స్నేహితురాలు వివాహం ప్రక్క మండలంలో జరుగుటకు కొంత టైం ఉండడంతో ఈ లోపు అల్లిపురం గ్రామానికి చెందిన వారితో ఖమ్మం జిల్లా వైరా నుండి వచ్చిన ముగ్గురు గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావి దగ్గరకు స్నేహితులు ఈత కొడుతుండగా అందులో ఒక్కరూ ఐన అకిరా నందన్ అనే బాబు ఈత రాకపోయినా వారితో అందులో దూకాడని అటు తరువాత మునిగి పోయాడని స్నేహితులు ఎంత ప్రయత్నం చేసిన అతను కనిపించలేదని వెంటనే గ్రామంలోని వారికి సమాచారం తెలుపగా వెంటనే వారు వచ్చి ఫైర్ పోలీసులకు సమాచారం తెలుపగా వారు స్థానిక ఈత గాల్లతో మరియు చేపల వలలతో బందువులు వెతికించిన ఫలితం లేదని ఆ బావి చాలా లోతుగా ఉంటుందని సమాచారం స్థానిక పోలీసు లకు ఇప్పుడే సమాచారం అందించారని సమాచారం.

స్నేహితురాలి పెండ్లికి వచ్చి ఇలా జరగడం తీవ్ర విషాదం నెలకొంది

## పెద్దపల్లి స్వతంత్ర ఎం పీ అభ్యర్థిగా జూపాక కిరణ్ నామినేషన్



**సి కే న్యూస్ ( సంపత్) ఏప్రిల్ 26:**మాదిగలను మాదిగ ఉపకూలాలను రాజకీయంగా అణిచి వేస్తున్న కాంగ్రేస్ బీజేపీ బిఅర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలనే పెద్దపల్లి ఎస్సి రిజర్వేషన్ లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్టు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి జూపాక కిరణ్ విలేకరుల సమావేశంలో తెలిపారు.తెలంగాణలో మాదిగల జనాభా శాతం అధికంగా ఉంటే మూడు పార్లమెంట్ స్థానాలలో పెద్దపల్లి, వరంగల్,నాగర్ కర్నూల్ స్థానాలు ఎస్సి రిజర్వేషన్ లో అధికార కాంగ్రెస్ ఒక్కసీటు కూడా ఇవ్వలేదని బీజేపీ ఒక్క సీటు బిఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు ఇచ్చాయని మాదిగలకు మాదిగ ఉపకులాలను చిన్న చూపు చూస్తూ ఉన్నాయని ఆ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే పెద్దపల్లి పార్లమెంట్ నుండి నన్ను గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన జూపాక కిరణ్ ఉన్నత విద్యావంతుడు పార్లమెంట్ లో ఎస్సి వర్గీకరణ మాదిగలకు జరుగుతున్న అన్యాయం పై పోరాడుతానని కిరణ్ అన్నారు.పెద్దపల్లి నియోజక వర్గంలో ఒకే కుటుంబం 50 ఏళ్లుగా గెలుస్తూ ప్రజలకు ఎం ఓరగా బెట్టారో చెప్పాలని జూపాక కిరణ్ డిమాండ్ చేశారు.

## ఘనంగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ వర్ధంతి

● కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర నాయకులు మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ నియోజక వర్గంలో కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర నాయకులు మరియు కొల్లాపూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు తెలంగాణ ఉద్యమకారులు ఆధ్వర్యంలో శు క్రవారం ఘనంగా ఆయన వర్ధంతిని నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గణిత మహా మేధావి శ్రీనివాస రామానుజన్ అని, మానవ మనుగడకు ఆయన చేసిన సేవలు అమోఘమని నియోజకవర్గ కట్టా శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.

శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ బ్రిటీష్ పరిపాలనా కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు. శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడు. అనంతరం ఆయన శ్రీనివాస రామానుజన్ వర్ధంతి సందర్భంగా కొల్లాపూర్ నియోజక వర్గంలో కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర నాయకులు వారు ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు రామానుజన్ చిత్రపటానికి కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ పూల మాల వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పసుపుల కుమారు, నాంచారి గౌడు, రాము తదితరులు పాల్గొన్నారు



# భద్రాచలం నియోజకవర్గంలో ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం...

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేసిన విధంగానే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తుంది...
- భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు.
- మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండా నే.....
- అభివృద్ధి కోసం పరితపించే పోరిక బలరాం నాయక్ ని ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారు...
- మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగల శ్రీనివాస్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 26,**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుకుంటూ మాజీ గ్రంథాల చైర్మన్ భోగల శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ, కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచల శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ప్రజలతో మమేకమై మాట్లాడుతూ.....

గత పదిలుగా భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి కొంటుపడిందని, మళ్లీ ఇంకో ఐదు ఏళ్ళు అభివృద్ధిలో వెనక్కి పోకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీతోనే భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆలోచించి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ ని కూడా అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించి కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కూడా అధికారంలోకి విచ్చే విధంగా ప్రజలు దీవించాలని.

భద్రాచల నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ని గెలిపించుకోవడం ద్వారా, ఎమ్మెల్యే నిధులు,ఎంపీ నిధులు తెచ్చుకుని భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసుకునే గొప్ప అవకాశం ఉందని. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్ర ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా మల్లు బట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి వర్యులుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్నందున, వారి ముగ్గురు సహకారంతో భద్రాచలం నియోజకవర్గని వేగంగా అభివృద్ధి చేసే అవకాశం ఉందని ఎన్నికల అయన ప్రచారంలో ప్రజలకు వివరించారు.

ప్రజలతో మాజీ గ్రంథాల చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దక్షిణా యోధ్యగా పేరుగాంచి నటువంటి భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయాన్ని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కానీ, పదియేలు తెలంగాణను పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం కానీ అభివృద్ధి పై ఆలోచన లేకుండా భద్రాచల రామాలయాన్ని విస్మరించారని. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ భద్రాచల అభివృద్ధికి కట్టుబడి ఉందని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి భద్రాచలాన్ని అభివృద్ధి చేసి తీరుతుందని.

పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవడం ద్వారా, తిరుమల తిరుపతి , యాదాద్రి తరహాలో గొప్ప ఆధ్యాత్మిక దేవాలయం లాగా రామాలయాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన ప్రజలకు వివరించారు.

ఎన్నికల ప్రచారంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము, రాగం సుధాకర్, ఆలీ పాషా, నర్రా రాము,దుద్దుకూరు సాయిబాబా, గండేపల్లి హనుమంతరావు, ఎండి నవాబ్, అన్నెం రామిరెడ్డి, అన్నెం వెంకటేశ్వర రెడ్డి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి,తుమ్మల రాణి,ఒంగోలు దేవకి, కట్టా కళ్యాణి, పద్మప్రియ, రూపా దేవి ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలు అధ్యక్షులు పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం

- ఆపదలో ఆప్తులు, రక్త దాతలు
- డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 26:**రక్తదానం మహాదానం ఆపదలో ఆప్తులు రక్తదాతలు అని డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు అన్నారు. హైదరాబాదులో కిడ్నీ ఆపరేషన్ కొరకు బి పాజిటివ్ బ్లడ్ కావాలని పేషెంట్ తాలూకు బంధువులు ట్రస్ట్ సభ్యుడు బాపనపల్లి అంజికి ఫోన్ చేయడంతో వెంటనే స్పందించి వెళ్లి బి పాజిటివ్ రక్తం ఇవ్వటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ చరవాణిలో సంప్రదించిన వెంటనే ట్రస్టు సభ్యులను పంపించి రక్తదానం చేయించడం జరుగుతుందని తెలిపారు. డి ఎస్ ఆర్ ట్రస్ట్ తరఫున బాపనపల్లి అంజి, ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఉన్నదానితో తృప్తి చెందడం కాదు, సాటివారికి సాయపడి తృప్తి చెందాలని ప్రతి ఒక్కరు విధిగా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని దగ్గుపాటి బాబురావు ఈ సందర్భంగా అన్నారు.

# దేవుళ్ళ పేరుతో ప్రచారం చేస్తున్న బిజెపి ని ఓడించాలి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు నాయక్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఏప్రిల్ 26**మఠంపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం ఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన స్థానిక పార్టీ ఆఫీస్ లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ మాట్లాడుతూ దేవుళ్ళ పేరుతో ప్రచారం చేస్తున్న మతోన్మాద బిజెపిని ఓడించాలని దేశాన్ని రక్షిద్దాం అని మతం పేరుతో గుళ్ళు గోపురాల పేరుతో మోసం చేస్తున్న బిజెపిని ఓడించండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోత్ బాలు నాయక్ మేళ్లచెరువు మండల కార్యదర్శి వట్టెపు సైదులు మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా కే వెంకట్ రెడ్డి జాల. తిరుపతయ్య. చల్ల లింగయ్య కంటుకోటయ్య బి సాంబయ్య. డిహరియా పొడిచెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

# పి.ఆర్ సి.కమిటీకి తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతిపాదనలు



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** రెండవ పి ఆర్. సి . చైర్మన్ శివ శంకర్ తో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి,రాష్ట్ర సెక్రెటరీ జనరల్ సి. చంద్రశేఖర్ నాయకత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం హైదరాబాదులో సమావేశమై విశ్రాంత ఉద్యోగుల సమస్యల పై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ వివరాలను సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు శుక్రవారం సంఘ సభ్యులకు తెలియ చేసారు.

రెండవ పీఆర్సీ కమిటీకిఅందించిన సంఘ ప్రాతినిధ్యంలో పెరుగుచున్న ధరలు , విద్య,వైద్యం వంటి ఇతర ఖర్చులను దృష్టిలో పెట్టుకొని 2023 జూలై నుండి అమలు కావలసిన పి.ఆర్ సి ఫిట్మెంట్ ను ప్రస్తుతం ఉన్న డీ . ఏ.కు 2023 జూలై నాటికి పెండింగులో మూడు డి . ఏ లు కలిపి 40 శాతం పిట్మెంట్ తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. అదేవిధంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించాలని కోరారు. పెన్షన్ కమ్యూటేషన్ 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని కోరుతూ అందుకు అవసరమైన సాంకేతిక అంశాలు వివరించారు. విద్యాశాఖలో 1984 నుండి తెలంగాణా ప్రాంతంలో పనిచేసిన సుమారు 11 వేల మంది స్పెషల్ టీచర్స్ కు ఆంధ్రప్రదేశ్ లో 28 జి.ఓ ప్రకారం ఇచ్చిన విధంగా స్పెషల్ టీచర్స్ గా పనిచేసిన కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి పెన్షనరి బెనిఫిట్ కలిగేలాగ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయమని పి ఆర్ సి కమిటీ నీ కోరారు.

అదే విధంగా కనీస పెన్షన్ కాలానుగుణంగా పెరిగిన ధరలను బట్టి రూ.30 వేల రూపాయల దహన సంస్కార ఖర్చులు రూ 50 వేలకు పెంచాలని, విశ్రాంత ఉద్యోగులకు ప్రస్తుతం ఇస్తున్న వైద్య భత్యం రూ 600 నుండి రూ 4 వేలకు పెంచాలని,58 సంవత్సరాలకు రిటైర్డ్ అయిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల కు 65 సంవత్సరాలు వయస్సు నిండి నప్పటి నుంచి క్వాంటం ఆఫ్ పెన్షన్ మంజూరు చేయాలని పీఆర్సీ కమిటీకి సూచించారు.

గ్రాట్యుటీ రూ 25 లక్షలకు పెంచాలని,అన్ని జిల్లా కేంద్రాల్లో వెల్ నెస్ సెంటర్స్ ఏర్పాటు చేయాలనీ,జిల్లా కేంద్రాల్లో పెన్షనర్స్ హోమ్స్ తదితర 29 అంశాల గురించి పి ఆర్. సి చైర్మన్ తో చర్చించటం జరిగిందన్నారు. చర్చల్లో పాల్గొన్న పి. ఆర్. సి చైర్మన్ శివశంకర్ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ చర్చల్లో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి ,రాష్ట్ర సెక్రెటరీ జనరల్ సి. చంద్ర శేఖర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు శంకర్ రెడ్డి , పైడిపల్లి శరత్ బాబు ,నరసింహారావు,రెండవ పి ఆర్ సి కమిటీ సభ్యులు రామయ్య పాల్గొన్నట్లు తెలిపారు.

# కబ్జాకోరుల చేతి నుండి రోడ్డును కాపాడి సిసి రోడ్డు నిర్మించాలి

- రజక సంఘం నాయకులు రాజమండ్రి వెంకటేశ్వర్లు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 26,**అన్నపరెడ్డి పల్లి మండల పరిధిలో ఎర్రగుంట గ్రామంలో గల ముక్కెర బజారులో , ఆర్ అండ్ బి రోడ్ నుండి చాకలి హుస్సేన్ ఇంటి వరకు సిమెంట్ రోడ్ 100 మీటర్లు మంజూరైన చివరి వరకు పోయకుండా 70 మీటర్లు పోసి వదిలేశారు, కొంతమంది అండదండలతో రోడ్డు పనులు పంచాయతీ సిబ్బంది ఆపేశారని వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని, భద్రాచలం రజకవృత్తిదారుల సంఘం మండల కమిటీ ఇంచార్జ్ రాజమండ్రి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో జరిగిన రజక వృత్తిదారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలో హుస్సేన్ ఇంటి నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు 12 అడుగుల రోడ్డు ఉన్నదని పంచాయతీ వారు తీర్మానం చేసి రెండుసార్లు గ్రావెల్ రోడ్డు పంచాయతీ వారు పోశారని

ఇప్పుడు 150 అడుగులు దూరం సిసి రోడ్డు నిర్మాణం చేయకుండా వదిలి పెట్టారని ఆరోపించారు. హుస్సేన్ ఆ వీధి ప్రజలు గత 20 సంవత్సరాల నుండి అదే దారిలో నడుస్తున్నారని వారి మీద కక్షతో కొంతమంది రోడ్డే లేకుండా చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారులకి కొంతమంది గ్రామపంచాయతీ సిబ్బంది సహకరిస్తున్నారని అన్నారు. ఈ విషయంపై ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని తక్షణమే రోడ్డును కొనసాగించక పోతే మా భద్రాచలం పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి హుస్సేన్ కి న్యాయం జరిగే వరకు అండగా ఉండి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గొట్టాల, రామకృష్ణ, రాజమండ్రి, రాంబాబు, అలుగునూరి వెంకన్న రాజమండ్రి శ్రీను మరియు మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జగ్గారి వారి రిసెప్షన్ లో పాల్గొన్న గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి

**చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి**



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:**కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని చిన్నంబావి మండలం పెద్ద మరూర్ గ్రామానికి చెందిన శ్రీమతి జగ్గారి, శకుంతలమ్మ – జగ్గారి వెంకట్ రెడ్డి, (రిటైర్డ్ టీచర్) ల ఆహ్వానం మేరకు వారి కుమారుడు శ్రీనాథ్ రెడ్డి ఆధ్య (దివ్య) ల వివాహ వేడుకల్లో పాల్గొన్న చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి. అనంతరం ఆమె ఆ నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు ఆమెతో పాటు వనపర్తి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

# లిటిల్ ప్లవర్స్ విద్యార్థినులను అభినందించిన ఐటీడీఏ పీవో



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 26,**గురువారం ప్రకటించిన జేఈఈ ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ బాలికలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ శుక్రవారం నాడు తన చాంబర్లో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ సాహితీ నిహారికలు భద్రాచలం ఖ్యాతిని పెంచారని కొనియాడారు. ఏజెన్సీలో విద్యని అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆకాంక్షించారు. ఇంటర్ ఫలితాలతో పాటు జేఈఈ ఫలితాలలో కూడా ర్యాంకులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలను ఈ సందర్భంగా పిఓ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు మరెన్నో విజయాలను అందుకోవాలని కోరారు. ఏజెన్సీలో విద్యాభివృద్ధి కోసం ఐటిడిఏ అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు విద్యార్థినుల తల్లిదండ్రులు తోపాటు కళాశాల అధ్యాపకులు బషీర్ పాల్గొన్నారు

# ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ జన్మదిన వేడుకలు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 26,**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ జన్మదినం సందర్భంగా మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.

ఈ జన్మదినం వేడుకలకు భద్రాచల శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు హాజరై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ తో దగ్గర ఉండి కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

ఈ జన్మదిన వేడుకలలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము,కాంగ్రెస్ నాయకులు ఆలీ పాషా, దుద్దుకూరు సాయిబాబా,రాగం సుధాకర్,నర్రా రాము,ఎండి నవాబ్, అన్నెం రామిరెడ్డి,అన్నెం వెంకటేశ్వర రెడ్డి,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి,తుమ్మల రాణి, ఒంపోలు దేవకి,కట్ట కళ్యాణి, రూపా దేవి, పద్మ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులు, రాజ్యాంగం రక్షణ కు బిజెపి ను ఓడించాలి.

- సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 26,**కార్మికహక్కుల రక్షణ ,రాజ్యాంగం పరిరక్షణ కోసం పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ని ఓడించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మచారి కార్మికులకు విజ్ఞప్తిచేశారు. సిఐటియు మండల కమిటి సభ్యురాలు విజయశీల అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికలు, కర్తవ్యాలు అనేఅంశంపై జరిగిన సదస్సులో బ్రహ్మచారి ముఖ్యవక్తగా హాజరై మాట్లాడారు. బిజెపి పాలనలో అవినీతి చట్టబద్ధం చేశారని అందుకు ఎన్నికల బాండ్లు ఒక ఉదహరణ అని పెర్కొన్నారు. కార్పోరేట్ కంపెనీల స్పాన్సరింగ్ తో బిజెపి నడుస్తుందని అన్నారు. 10 సంవత్సరాల పాలన మెుత్తం బాడా బడా సంపన్నుల సేవతోసాగిందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బిజెపి ఎం పిలు మంత్రులు బహిరంగంగా ప్రకటించటం గమనిస్తే దేశంలో ప్రజాస్వామ్యం నియతృత్వంగా మారిపోయిందని అర్ధమవుతుందని అన్నారు. రాజ్యాంగ బద్దంగా స్వయం ప్రతిపత్తితో పనిచేయవలసిన ఎన్నికల కమిషన్, సి.బి.ఐ., ఐ టి.డి, ఈ డి వంటి సంస్థలను బిజెపి తనజేబుసంస్థలు మార్చిందనిఅన్నారు. బిజెపి వాషింగ్ మిషన్ లో చేరిన అవినీతిపరులు నీతిమంతులుగా మారుతున్నారని ఎద్దేవచేశారు.

కార్మిక చట్టాలను, ప్రజాస్వామ్యిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ని ఓడించకపోతే దేశం ఇవే చివరిఎన్నికలుగా మారతాయని అన్నారు. ధరల నియంత్రణ,ఉద్యోగ ఉపాది అవకాశాలకల్పన లో బిజెపి విఫలమైందన్నారు. భక్తి ,మతం వంటి సున్నితమైన విషయాలను రాజకీయాలకు వాడుకుని విద్వేశాలను రెచ్చగొడుతుందని అన్నారు. భక్తి ,మతం అని ముసుగులో బిజెపి సాగిస్తున్న ఆర్ధిక, సామాజిక ,సాంస్కృతికి దోపిడిచేస్తుందని అన్నారు. బిజెపి ఓటమికోసం ప్రతి కార్మికుడిన కలిసి ప్రచారం చేయాలని సిఐటియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కరపత్రాలు బుక్ లెట్స్,సదస్సులు,జనరల్ బాడీసమావేశాలు,కార్మిక నివాస ప్రాంతాలలో ప్రచారం చేయాలని సిఐటియు నిర్ణయిందని తెలిపారు. ఈసదస్సులో సిఐటియు మండల నాయకులు ఆటో యూనియన్ అధ్యక్షులు పామరు బాలాజి, సోడిపృధ్వీ, లక్ష్మి,విజయ్, నర్సింహారావు,కిషోర్,సావిత్రి,సుభద్ర,ఇర్పసత్యవతి,అంజమ్మ, నవీన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత తోనే మలేరియా నివారణ

- కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 26:** ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్
పద్మ మాట్లాడుతూ మలేరియా వ్యాధి తగ్గించడానికి మలేరియా పై పోరాటాన్ని మరింత వేగవంతం చేయాలని కోరారు. మలేరియా వ్యాధి ఆడ అనాఫిలియస్ దోమ కుట్టడం వల్ల ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుందని చలి జ్వరంతోపాటు తలనొప్పి ఒళ్ళు నొప్పులు ఉంటాయని ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు ఉన్న ఎడల దోమల వ్యాప్తి జరిగి మలేరియా, డెంగ్యూ , బోదకాలు, చికున్ గున్యా మెదడు వాపు వంటి వ్యాధులువ్యాపిస్తాయనీ ఇంటి చుట్టు పక్కల పగిలిన కుండలు, టైర్లు ,జాడీలు ,డిస్పోజల్ గ్లాస్ లేకుండా చూడాలని వారానికి ఒకరోజు డ్రై డే పాటించి నీటి తొట్లు, డ్రమ్ములు , ఓవర్హెడ్ ట్యాంకులను కడిగి ఆరబెట్టాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యులు డాక్టర్ వాణి, సూపర్వైజర్ పద్మ, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ , ఉదయగిరి శ్రీనివాస్,ఎల్ టి రమేష్ ,విజయ శ్రీ, లలిత ,వరలక్ష్మి,, ఝాన్సి, ప్రశాంతి, స్వరూప, జ్యోతి, సంతోషి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చెయ్యటమే కాంగ్రెస్ లక్ష్యం- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి.

- బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న 40 కుటుంబాలు.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం లో కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 40 కుటుంబాలు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.
ఎమ్మెల్యే, డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు ఖమ్మం జిల్లా మంత్రివర్యులు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర%శీ% లో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మరియు సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి చూసి పార్టీ లో చేరిన రేజర్ల కుటుంబ సభ్యులు అందరికి ధన్యవాదములు తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మరియు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ%శీ% రెండు అభివృద్ధి వైపు నడుపుతూ గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చెయ్యటమే కాంగ్రెస్ లక్ష్యం అని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలి అని కోరారు.గ్రామాల్లో ఇంటి, ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించి, త్వరలో కాంగ్రెస్ పార్టీ ప్రారంభించే పథకాలు కూడా ప్రజలకు తెలిపి హస్తం గుర్తు పై ఓటు వేసి గ్రామాల్లో మెజారిటీ తీసుకు రావాలి అని తెలియజేసారు.
ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపాలిటీలో నిర్లక్ష్యానికి గురవుతున్న 11వ వార్డు.

- కనీస మౌలిక సదుపాయాల కల్పనలో వెనకడుగు.
- కేవలం కొత్తగూడెం టౌన్ ఏరియా పైనే ప్రత్యేక దృష్టి.
- రెండు దశాబ్దాల పైబడిన మున్సిపాలిటీ చరిత్రలో ఇంకా తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్డు సమస్యల కోసం వేడుకోలు.
- రామవరం ప్రాంతంలోని వార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలని వినతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 26,**
కొత్తగూడెం మున్సిపాలిటీ 11వ వార్డు వనందాసు గడ్డ, చిట్టి రామవరం తండాలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ.. స్థానిక ప్రజలు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ కు వినతి పత్రం (కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో) సమర్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ.. వార్డులో నేటికీ సీసీ రోడ్లు, డ్రైనేజీ వీధి దీపాలు లేని వీధులు చాలా ఉన్నాయని అన్నారు. వెంటనే కొత్తగూడెం మున్సిపల్ అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు.
స్పందించిన అధికారులు.. సోమవారం 11వ వార్డును సందర్శించి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్ణచందర్, రాజ్ కుమార్, శ్రీనివాస్, కోరి శ్రీనివాస్, విజయ్ కాంత్, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీగా గెలిపిస్తే ప్రజల సమస్యలపై పోరాడతా





- నాగర్ కర్నూల్ అభివృద్ధే నా లక్ష్యం
- ఇక నా ప్రాంత ప్రజలు మోసపోరు...! వారి వెంట నేను ఉంటా...!
- నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** నాగర్ కర్నూల్ ఎంపీగా తనను గెలిపిస్తే దశబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం కోడేరు మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ఆచరణకు సాధ్యంకానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పాలన అరాచకంగా ఉందన్న ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలపై
కాంగ్రెస్ నాయకులు దాడులు చేస్తున్నారన్నారని ఆరోపించారు. విభజన హామీల నెరవేర్చని బిజెపికి పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదని ఆయన విమర్శించారు. బిజెపికి ఓటు వేస్తే రాజ్యాంగం రద్దవుతుందని,రాజ్యాంగం రద్దయితే రిజర్వేషన్లు కోల్పోతామన్నారు. పెంట్లవెల్లిలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఓట్లకోసం డబ్బులు పంపిణీ చేసినా కూడా కాంగ్రెస్ పార్టీకి తక్కువ ఓట్లు వచ్చాయని మాట్లాడడం దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావును శాసనసభ సభ్యత్వాన్ని రద్దుచేసి బర్తరఫ్ చేయాలన్నారు. మంత్రి వ్యాఖ్యలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. తనను ఎంపీగా గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులూ బీరం హర్ష వర్ధన్ రెడ్డి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ రంగినేని అభిలాష్ రావు,అసెంబ్లీ ఇంచార్జ్ ఆంజనేయులు గౌడ్, మండల అధ్యక్షులు సూర్య రాజశేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు రఘు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నిందితులను అరెస్టు చేయాలి:డా. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

కొల్లాపూర్ ప్రాంతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ గూండాలు బీఆర్ఎస్ నాయకులపై చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చిన్న కారుపాములకు చెందిన బీఆర్ ఎస్ నాయకులు వేమిరెడ్డి జగదీష్ రెడ్డిని కర్రలతో పాశవికంగా దాడి చేయడంపై బాధితునితో కలిసి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో సామాన్యులకు రక్షణ లేదన్న ఆయన కొల్లాపూర్ ప్రాంతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అరాచకాలకు అడ్డు,అదుపు లేకుండా పోతున్నాయని ఆరోపించారు. నిందితులను పోలీసులు తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడులకు ఎవరు భయపడొద్దన్న ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలుకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం ఏ ఎస్ పి కి లొంగిపోయిన నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యుల.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 26,** సుక్మా జిల్లా జిల్లా,నెమలగూడ గ్రామానికి చెందిన నిషేధిత మావోయిస్ట్ పార్టీకి చెందిన ఒక మిలీషియా కమాండర్ మరియు టి ఏ కె ఎం ఎస్ అధ్యక్షురాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు.
లొంగిపోయిన నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యుల వివరాలు :-
1.పోడియం ఇడుమయ్య ఏ హరీష్ తండ్రి హడుమా , 33 సం", నివాసం నెమలగూడ, కిష్టారం పి ఎస్,సుక్మా జిల్లా, చతిస్గడ్.
2.ఉయికే ముత్యాలక్క భర్త రామయ్య , 48 సం" , నివాసం నెమలగూడ, కిష్టారం పి ఎస్, సుక్మా జిల్లా చతిస్గడ్.
పోడియం ఇడుమయ్య ఏహరీష్ 2011 సంవత్సరంలో మిలీషియా సభ్యుడిగా చేరాడు.అప్పటి నుండి మిలీషియా సభ్యుడిగా ఉంటూ 2022 సంవత్సరంలో నెమలగూడ ఆర్ సి పి కి మిలీషియా కమాండర్ అయ్యాడు.
ఉయికే ముత్యాలక్క భర్త రామయ్య ను సావిత్రి (, డి వి సి ఎం ఐ/సీ కిష్టరామ్ ఏరియా కమిటీ) నెమలగూడ ఆర్ పి ఎం యొక్క డి ఏ కె ఎం ఎస్ లో సభ్యురాలిగా చేర్చుకున్నారు.అప్పటి నుండి డి ఏ కె ఎం ఎస్ లో సభ్యురాలిగా ఉంటూ మావోయిస్ట్ పార్టీ నాయకులు చెప్పిన విధంగా పని చేసింది.
నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన నాయకులు మరియు దళసభ్యులు ఆదివాసీ ప్రజలను బెదిరిస్తూ,ఆదివాసీ యువతీ యువకులను,మైనర్ బాలబాలికలను మిలీషియాలో మరియు దళాల్లో బలవంతంగా చేర్చుతూ,ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి అడ్డుపడుతున్నారు.
నిషేధిత సీ పీ ఐ మావోయిస్ట్ పార్టీకి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గాని సహకరించవద్దు.మావోయిస్ట్ పార్టీకి వ్యతిరేకంగా పోరాడి మీ హక్కులను కాపాడుకోవాలని,అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆదివాసీ గ్రామాల ప్రజలను ఈ సందర్భంగా కోరుచున్నాము.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి చేపట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై గత కొంతకాలం నుండి సిపిఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు మరియు దళ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోతున్నారు.
ఇప్పటికే అనేకమంది నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ నాయకులు, సభ్యులు తమ పార్టీ ప్రజలలో ఆదరణ కోల్పోయిందని గ్రహించి ఈ సిద్ధంతాలు విజయం సాధించలేవని తెలుసుకొని,ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని అనేకమంది పోలీసు వారి సమక్షంలో లొంగిపోవడం జరుగుచున్నది. మావోయిస్టు పార్టీ నుండి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలనుకు నేవారు స్వచ్ఛందంగా గానీ, బంధుమిత్రుల ద్వారా గాని తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్లో గాని లేదా జిల్లా పోలీసు ఉన్నతాధికారులను గానీ సంప్రదించగలరని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ తరఫున విజ్ఞప్తి చేశారు.

## శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో బండ లాగు బల ప్రదర్శన పోటీలు ప్రారంభం





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఏప్రిల్ 26** సూర్యాపేట జిల్లా మఠం పల్లి మండల కేంద్రంలోని శుభవార్త దేవాలయ మహోత్సవం పురస్కరించుకుని మఠం పల్లి మండల కేంద్రంలోని వివి హైస్కూల్ మైదానంలో 2 తెలుగు రాష్ట్రాల ఎద్దుల బండ లాగు బల ప్రదర్శన శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది ఈ పోటీలు 3 రోజులు కొనసాగుతాయని అధ్యక్షులు గాదె జయ భరత్ రెడ్డి తెలిపారు.ఇట్టి పోటీలు విచారణ గురువులు ఫాథర్ మార్టిన్ పసల ఆదూరి కిషోర్ రెడ్డి సంఘం సభ్యులు చర్చి కమిటీ పెద్దలు బ్రదర్స్ సిస్టర్స్ ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్నారు .భారీగా తిలకిస్తున్న ప్రజలు

## శ్రీసీతారామాంజనేయ క్షేత్రం లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు వైభవం గా సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన

**తిరుపతి జిల్లా గూడూరు సి కే న్యూస్ ప్రతినిధి(26-04-2024)** గూడూరు రెండో పట్టణ పరిధిలోనీ తిలక్ నగర్ శ్రీ సీతా రామాంజనేయ క్షేత్రం నందు శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఆలయ సేవకులు,తిలక్ నగర్ ప్రజల సహకారంతో శ్రీ సీతా రాముల కళ్యాణం వైభవంగా జరిగింది.మల్లాం ప్రాంతానికి చెందిన గూడలి సుధీర్ స్వామి,అర్చకుల ఆధ్వర్యంలో కళ్యాణ కార్యక్రమం వేడుకగా జరిగింది.అనంతరం గూడూరు శ్రీ శివలలిత భరత నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో పిండి మల్లిక శిష్య బృందం భరత నాట్య కార్యక్రమం నిర్వహించారు.తిలక్ నగర్, ఇందిరానగర్,గాంధీ నగర్ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నృత్య గురువుకు ప్రోత్సాహకంగా గూడూరు పట్టణానికి చెందిన ప్రముఖ మొబైల్స్ వ్యాపార సంస్థ లక్కీ మొబైల్స్ అధినేత నవీన్ ప్రత్యేక బహుమతిని అందజేసారు. నృత్య విద్యార్థులకు జ్ఞాపికలను కటకం శంకర్ అందజేసారు.ఈ కార్యక్రమాల్లో సింహపురి విద్య సంస్థల



వ్యవస్థాపకులు పానుగంటి సాయి సురేష్,శ్రీ సీతా రామాంజనేయ క్షేత్రం ధర్మకర్తలు ఉడతా శరత్ యాదవ్,బైన బోయిన పద్మ,కృష్ణయ్య, మద్దులూరు వెంకట సుబ్బరాజు(పెద్ద రాజు), ముంగర శ్రీధర్ నాయుడు,సుబ్బయ్య యాదవ్,గౌస్ భాషా, అవినేని శ్రీనివాసులు నాయుడు,పూజారి నారాయణ శశి,కటకం శంకర్,ఉదయ్,మొగుదాసు నాగరాజు,శివ, మునీంద్రా తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎం.ఎల్.ఏ మందుల సామెల్



**సికె న్యూస్ అడ్డగూడూర్ ప్రతినిధి(రాజు)ఏప్రిల్ 26:** అడ్డగూడూర్ మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుల సోమయ్య లక్ష్మి కుమారుడు మందుల సందీప్ అశ్వినిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఈ కార్యక్రమంలో మందుల పరశురాములు పత్తేపురం ఆదిత్య పాల్గొన్నారు

## మతోన్మాద శక్తుల వైఫల్యానికి కాంగ్రెస్‌ను విజయవంతం చేయాల్సిన అవసరం ఉంది.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు మహమ్మద్ ఖాన్.......



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 26,** గత 10 సంవత్సరాలుగా దేశంలో మత విద్వేషాలు వేగంగా వ్యాప్తి చెందడం వల్ల ముస్లిం మైనారిటీ సమాజంతో పాటు ఇతర స్థానికులు కూడా దేశ వ్యాప్తంగా అభద్రతా భావానికి గురవుతున్నారు దేశంలో మతోన్మాదం వల్ల ఎక్కువ నష్టాలు చవిచూడాలం టే కేంద్రంలో సెక్యులర్ పార్టీల ప్రభుత్వం అవసరం, దీని కోసం కాంగ్రెస్ నేతృత్వం లోని భారత కూటమిని అధికారంలోకి తీసుకురావడం దేశానికి మేలు చేస్తుంది. దేశంలో, తెలంగాణ రాష్ట్రం లో శరవేగంగా విస్తరిస్తున్న మతతత్వ వాదాన్ని అరికట్టాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తుంది మతతత్వాన్ని ఓడించేందుకు ప్రతిపాదిత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, అఖిలపక్ష పార్టీలను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణలో భాజపాను ఓడించగల ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు ముస్లింలు ముఖ్యంగా యువత పూర్తిగా ఓటింగ్ లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను గెలిపించాలని తద్వారా ఆధునిక భారతదేశంలో నిర్మించడంలో వంతు పాత్ర పోషించాలని ముస్లిం సోదరులను పండితులను మైనార్టీలను అభ్యర్థించారు, ముఖ్యంగా మైనారిటీ కమ్యూనిటీ వారి ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచాలి తక్కువ ఓటింగ్ కారణంగా, కమ్యూనల్ భారత్ లేదా జనతా పార్టీ అభ్యర్థులు లబ్ధి పొందుతారనే ఆందోళనలు ఉన్నాయి. మైనారిటీ కమ్యూనిటీ దానిని తొలగించడం చాలా ముఖ్యం అని అన్నారు.

# పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండ మైజేషన్ పూర్తి.

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 26,**జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు . శుక్రవారం ఐ డి ఓ సి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లో ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రామ్ కుమార్ గోపాల్ ఐ ఆర్ ఎస్ తో కలిసి ఎన్ఐసి వారు రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు.

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో కొత్తగూడెం , ఇల్లందు, పినపాక, భద్రాచలం మరియు అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 962 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,9 ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్లు ప్రపోజల్ నిమిత్తం రాష్ట్ర ఎన్నికల అధికారి గారికి పంపడం జరిగినది. రెండవ రాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా 1162 ప్రిసైడింగ్ అధికారులు,1162 సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 2324 ఓపిఓలు ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు.

ఈ సమావేశంలో ఎలక్షన్స్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి డిఐఓ సుశీల్ కుమార్, డిఎల్ఎంటి పి .సాయి కృష్ణ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆరూరు గ్రామం నుండి టిఆర్ఎస్ కార్యకర్తలు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక.

- జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి సౌజన్యంతో.
- మాజీ ఎంపీపీ చిట్టిడి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఎప్పుడు 26** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామం నుండి టిఆర్ఎస్ కార్యకర్తలు దాదాపు రెండు వందల మంది కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో జాయిన్ అయినారు.

బోనగిరి ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా వేసుకున్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలిసిమెలిసి పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని.

ఎంపీ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని బారి మెజార్టీ తో గెలిపించే దిశగా పనిచేయాలని మీడియాతో మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి. అరూర్ పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి. ఎంపీపీ నూతి రమేష్ రాజు జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి. మండల కాంగ్రెస్ నాయకులు జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ పరమేష్ ఓబీసీ వలిగొండ మండలం అధ్యక్షులు కనకాచారి. జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీరెడ్డి తుమ్మల శ్రీనివాస్ చెరుకు శివయ్య గౌడ్ బండారు నరసింహారెడ్డి. శివశాంత్ రెడ్డి బుర్ర నరసింహ బండి రవి మాజీ ఎంపిటిసి మల్లేశం. శివశంకర్ తుమ్మల సంతోష్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఎవరు ఆపలేరు.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ.

టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ రెండు ఒకటే రెండు పార్టీలను నమ్మవద్దు. తెలంగాణలో 10 సంవత్సరాల నుండి పరిపాలన చేసి తెలంగాణ ప్రజలను మోసం చేసిన పార్టీలు.


బోనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి.

భారీ మెజార్టీతో గెలుస్తున్నారు వారి గెలుపు ఎవరు ఆపలేరు.

తెలంగాణ ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ వలనే సాధ్యం అని మీడియాతో మాట్లాడినారు.

## కాంగ్రెస్ పార్టీలోకి ఎడవల్లి కృష్ణ

పార్టీలోకి సాధనంగా ఆహ్వానించిన చెరికల కమిటీ ఛైర్మన్:జగ్గారెడ్డి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 26,**హైదరాబాద్ గాంధీభవన్ లో చెరికల కమిటీ ఛైర్మన్ జగ్గారెడ్డి అధ్వర్యంలో ఎడవల్లి కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేర్చారు. ఈ. కార్యక్రమము లో రాయల శాంతయ్య, చావా వీరయ్య చౌదరి,బొమ్మిడి మల్లికార్జున్,పల్లపు వెంకటేశ్వర్లు, సిరంగి శ్రీనివాస్, చింత నాగరాజు, చారి,పెంకి శ్రీను,కత్తెర హనుమంతరావు,శెట్టిపల్లి వెంకట్, గద్దల రమేష్,వేమారెడ్డి,శ్రీను, ఇస్లావత్ రాజు,తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ అభ్యర్థి మేరీగ మురళి తనయుడు రేవంత్ చక్రవర్తికి మంగళహారతులు పట్టిన 32వ వార్డు మహిళలు



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (26-04-2024)**ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని,ఎమ్మెల్యేగా మేరీగా మురళిని గూడూరు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని. మేరీగ మురళి కుమారులు రేవంత్ చక్రవర్తి,హేమంత్ కళ్యాణ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

గూడూరు పట్టణంలోని 32 వార్డులో వైసీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగా మురళి కుమారుడు రేవంత్ చక్రవర్త ప్రచారం నిర్వహించారు గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. రేవంత్ చక్రవర్తి, మాట్లాడుతూ మా నాన్న మేరీగ మురళిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారని ప్రజలందరూ మీ ఇంటి బిడ్డగా జగన్మోహన్ రెడ్డిని మేరీగా మురళిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు,,బట్టా గోపి యాదవ్,మాజీ కౌన్సిలర్ నాసిన నాగులు,హర్ష,, నాసిన సుధాకర్,,శ్రీనాథ్,,మీరా అన్న,కృష్ణ ప్రసాద్ రెడ్డి,,యూత్ ప్రెసిడెంట్ వినోద్,శివ చైతన్య,,పూర్ణ,, వినోద్,శ్రీకాంత్,,తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దని విద్యార్థులు మళ్ళీపరీక్షలు రాయాలనికోరారు

నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కా నుగంటీ శ్రీశైలం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ ఆత్మకూర్ :**ఆత్మకూరు యం మండల కేంద్రంలోని ప్రముఖ సామాజిక సేవకుడు నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం గారు ప్రధమ ద్వితీయ సంవత్సరంలో ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థులకు తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సమయ వృధా చేయకుండా రానున్న రోజుల్లో గొప్ప గొప్ప విజయాలు సాధించాలని ఆయన అన్నారు తల్లిదండ్రుల కల మేరకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని ఆయన అన్నారు రాష్ట్రంలో కొందరు విద్యార్థులు పాస్ కాలేదని ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు అధైర్య పడవద్దని విద్యార్థులు మళ్లీ పరీక్షలు రాయాలని ఆయన కోరారు భయం వీడితే విజయం మనదేనని రానున్న రోజుల్లో విజయం సాధించి ముందుకు సాగాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయక బృందం తదితరులు పాల్గొన్నారు

# ఈతకు వెళ్లి యువకుడు గల్లంతు




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 26**:మఠంపల్లి మండలంలోని అల్లిపురం గ్రామ శివారులో ఉన్న ఓ రైతు వ్యవసాయ బావి కి 4గురు యువకులు ఈతకు వెళ్లగా అందులో ఒక్కరూ నీట మునిగిపోయాడని స్నేహితుల సమాచారం వివరాలకు వెళితే ఈ యువకులు కోదాడ ఓ ప్రయివేటు కళాశాలలో బి ఫార్మసీ చదువుతున్నారు.అందులో ఒక్కరూ ఆల్లిపురం గ్రామానికి చెందిన స్నేహితురాలు వివాహ ప్రధాన కార్యక్రమం నిన్న అనగా గురువారం జరిగింది.అట్టి వేడుకకు ఖమ్మం నకు చెందిన తోటి స్నేహితులు యువకులు ఆ వేడుకలో రాత్రి పాల్గొని మరుచటి ఉదయం అనగా ఈ రోజు స్నేహితురాలు వివాహం ప్రక్క మండలంలో జరుగుటకు కొంత టైం ఉండడంతో ఈ లోపు అల్లిపురం గ్రామానికి చెందిన వారితో ఖమ్మం జిల్లా వైరా నుండి వచ్చిన ముగ్గురు గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావి దగ్గరకు స్నేహితులు ఈత కొడుతుండగా అందులో ఒక్కరూ ఐన అకిరా నందన్ అనే బాబు ఈత రాకపోయినా వారితో అందులో దూకాడని అటు తరువాత మునిగి పోయాడని స్నేహితులు ఎంత ప్రయత్నం చేసిన అతను కనిపించలేదని వెంటనే గ్రామంలోని వారికి సమాచారం తెలుపగా వెంటనే వారు వచ్చి ఫైర్ పోలీసులకు సమాచారం తెలుపగా వారు స్థానిక ఈత గాల్లతో మరియు చేపల వలలతో బందువులు వెతికించిన ఫలితం లేదని ఆ బావి చాలా లోతుగా ఉండడంతో స్థానికులు రైతులు ట్రాక్టర్ మోటర్లతో నీటిని కొద్దిగా బయటకు పంపింగు చేయగా బావిలో నీటి పరిమాణం తగ్గడంతో ఇద్దరు ముగ్గురు దిగి శవాన్ని బయటకు తీశారు. శవ పంచనామా మండల రెవెన్యూ అధికారి,గ్రామ కార్యదర్శి పూర్తి చేశారు.వైరా నుండి తలిదండ్రులు వచ్చి కొడుకు పార్థివ దేహాన్ని చూసి బోరున విలపించారు.

## ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు తండ్రీ కొడుకు మృతి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ ఆత్మకూర్ :**రాయపల్లి గ్రామానికి చెందిన బోడ నరేష్,అతని కుమారుడు సాయి 10 చాడ గ్రామంలో బంధువులు ఇంటికి పండుగకి వెళ్లి.ఇంటి పక్కనే ఉన్న బావిలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు తండ్రి కొడుకులు ఇద్దరు మరణించారు.మృతి చెందిన బాలుడు సాయి ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి చదువుతున్నాడు.మృతుడు నరేష్ గతంలో చాలా రోజులు ఆత్మకూరు రాంనగర్ కాలనిలో నివాసం ఉండి మేస్త్రి పని చేసుకునేవాడు.

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రేగా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 26,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం తాళ్లగోమ్మూరు గ్రామంలో కాకాని రాంబాబు రమణ దంపతుల కుమార్తె మౌనిక వెడ్స్ నరసింహారావు ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ... తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ శాసనసభ్యులు %ఁ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకులు పోడియం నరేందర్, పార్టీ నాయకులు భూక్య శ్రీను, నరసింహారావు , పలువురు పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల పిల్లలు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగ పర్చుకోవాలి.

- డిజీయం(పర్సనల్) యస్.రమేష్.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 26,** సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో భద్రాద్రి స్టేడియం పివి కాలనీ నందు శుక్రవారం సింగరేణి ఉద్యోగుల బాలబాలికలకు పలు క్రీడలలో శిక్షణ నిమిత్తం నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం%-%2024ను ఏరియా డిజియం(పర్సనల్) యస్.రమేష్ చే లాంఛనంగా ప్రారంభించబడినది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డీజీయం( పర్సనల్) ఎస్.రమేష్ మాట్లాడుతూ... క్రీడలు శారీరక ఉత్సాహాన్ని, మానసిక ఉల్లాసాన్ని, చురుకుదనాన్ని, సమయస్ఫూర్తిని నైపుణ్యతను ఎంతగానో పెంచుతాయి. పిల్లలు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని మంచి క్రీడాకారులుగా ఎదిగేందుకు ఎంతగానో దోహదపడతాయి. సింగరేణి కుటుంబాల బాల బాలికలు ఎండలో తిరుగుతూ, సెల్ ఫోన్లు వినియోగిస్తూ వేసవి సెలవులను వృధ చేసుకోకుండా వారికి క్రీడల పట్ల ఆసక్తి, నైపుణ్యత పెంపొందించు టకు గాను సింగరేణి యాజమాన్యం ది. 26.04 .2024 నుండి మే 20వ తేదీ వరకు ఫుట్బాల్, అథ్లెటిక్స్ వాలిబాల్, కరాటే మరియు బాస్కెట్ బాల్ విభాగాలలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించ బడుతున్నాయి. కావున, సింగరేణి ఉద్యోగులు ఈ ఉచిత శిక్షణ శిభిరంలో 18 సం %××% లోపు వయస్సు గల తమ పిల్లలను అధిక సంఖ్యలో చేర్పించడం ద్వారా తమ పిల్లలు మంచి క్రీడాకారులుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలని తెలియజేశారు. కావున, సింగరేణి కుటుంబాల బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని తెలియజేశారు.

ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏఐటియుసి యూనియన్ నాయకులు యం.ఈశ్వర్, ఐ ఎన్ టి యు సి నాయకులు వి. కృష్ణం రాజు ,సి.ఎం.ఓ ఏ ఐ అధ్యక్షులు కృష్ణ మూర్తి , డబ్ల్యూ పి ఎస్ మరియు జిఏ కార్యదర్శి యండి మదార్ సాహెబ్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ , స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్ , స్పోర్ట్స్ మెన్ సురేష్, రాంలాల్, శిక్షకులు శ్రీ ప్రేమ్ కుమార్, నాగ రాజు, మనోజ్ కుమార్, స్వేతన్, కుమారి పద్మ, అరుణ్ పాల్, బాల బాలికలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



**ఖమ్మం / తల్లాడ, ఏప్రిల్ 26, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** తల్లాడ మండలంలోని బాలపేట గ్రామానికి చెందిన పడాల శ్రీనివాసరావు, రాజేశ్వరి దంపతుల కుమార్తెలు పహర్షిని, సాహితిల ఓనీల అలంకరణ వేడుక, కుమారుడు గార్గేయ్ సాయి పంచకట్టు వేడుక కార్యక్రమం శుక్రవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం మాజీ యం పి టీ సి జోసెఫ్, సొసైటీ డైరెక్టర్ శ్రీను, పడాల రతయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, వడ్డే రామారావు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, బొంతు వేణు, తాటి జయరాం, మారెళ్ల కోటేశ్వరరావు, చీకటి వెంకటేశ్వర్లు, మల్లిడి రామారావు, రాకేష్, రావూరి కృష్ణయ్య, ఇండ్ల రంగా, తోట వెంకటేశ్వర్లు, కోసూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# పేదింటి బిడ్డ వివాహానికి అండగా నిలిచిన గ్రామస్తులు






**సికే న్యూస్ అడ్డగూడూర్ ప్రతినిధి(రాజు)ఏప్రిల్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవికాల్వ గ్రామంలో పేదింటి బిడ్డ వివాహానికి గ్రామస్థులంతా బాసటగా నిలిచారు లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన సమత తల్లిదండ్రులు దామెర్ల లక్ష్మయ్య సైదమ్మ అనారోగ్యంతో ఇద్దరు మరణించారు. వారి అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం చేయాలని గ్రామానికి చెందిన రజక సంఘం అధ్యక్షులు అక్కెనపెల్లి నర్సయ్య గ్రామ వాట్సప్ గ్రూప్ లో పోస్ట్ చేయగ స్పందించిన గ్రామస్తులు సుమారు లక్షా ఎనభైవేలు అందజేశారు. అట్టి డబ్బులతో అమ్మాయికి రెండు తులాల పుస్తెలతాడు, అరతులం చెవులకమ్మలు గురువారం అమ్మాయి ప్రతానానికి అక్కెనపెల్లి నర్సయ్య ఆధ్వర్యంలో అందజేశారు. రాజకీయాలకు ,కులమతాలకు అతీతంగా గ్రామస్తుల సహాయాన్ని సమత బంధువులు అబినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి 20 వేలు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు 10 వేలు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం 10 వేలు , లక్ష్మీదేవి కాల్వ మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ 10 వేలు , మాజీ ఉప సర్పంచ్ 2 వేల రూపాయలను పంపగా గ్రామస్తులు వల్లంభట్ల రవీందర్ రావు, ఉప సర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, గురువారం పెళ్లి కూతురు సమతకు అందజేశారు, ఈ కార్యక్రమంలో బొమ్మగాని లక్ష్మయ్య, దామెర్ల పిచ్చయ్య, దామెర్ల వీరయ్య, అక్కని పెల్లి నరసయ్య, కంబాల వీరయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారుద

# బచ్చల కూరి శ్రీనివాస్ కుమారుని వివాహ మహోత్సవంలో పాల్గొన్న

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రసాద్ కార్యదర్శి రావూరి విజయభాస్కర్ మాదిగ**



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 26:**మఠంపల్లి మండలం బక్క మంతులు గూడెం గ్రామంలో బచ్చలకూరి శ్రీనివాస్ కుమారుడు బచ్చలకూరి శ్రీకాంత్ వివాహ వేడుకలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రావూరి విజయభాస్కర మాదిగ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు ప్రసాద్ వారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మేడి బొంగయ్య సార్ డైరెక్టర్ అండ్ డాన్స్ మాస్టర్ ఇరుగు ప్రభు ఈ సేవ ఇమ్మానుయేల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మీడియా మిత్రులు



**చేగుంట ఏప్రిల్ 26 ( సి. కే న్యూస్ )**మెదక్ జిల్లా చేగుంట 96 ఎలక్ట్రానిక్ మీడియా రీపోటర్ చికోడ్ మహేష్ వివాహనిక్ మెదక్ జే కే ఆర్ ఫంక్షన్ జరిగే విహానికి మండల్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రజాతినిధి న్యూస్ రిపోర్టర్.మొజామిల్, కిరణాలు న్యూస్ రిపోటర్ కొండి శ్రీనివాస్, జనం న్యూస్ రిపోర్టర్.అన్నం ఆంజనేయులు,తేజ న్యూస్ రిపోటర్ స్టాలిన్ నర్సిములు, న్యూస్ తెలంగాణ రిపోర్టర్ చౌదరి శ్రీనివాస్, ఎస్ 8 న్యూస్ రిపోటర్ సోమా వెంకటేష్, చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మసాయి పేట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు...

# రఘు రాం రెడ్డికి భారీ మెజారిటీతో సోనియమ్మ కు కానుకిద్దాం

- అశ్వారావుపేట కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో మంత్రి పొంగులేటి
- ప్రజా సేవకే రఘు రాం రెడ్డి పోటీ చేస్తున్నారు: మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి,అశ్వారావుపేట:** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించి.. సోనియమ్మ కు కానుక అందజేద్దాం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి దమ్మపేట మండలం ముష్టిబండ వద్ద ఏర్పాటు చేసిన అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం లో మాట్లాడారు. ఉత్కంఠ తర్వాత టికెట్ ను అధిష్టానం పరిపరి విధాల ఆలోచించి అభ్యర్థిని ఎంపిక చేసిందని తెలిపారు. అన్ని నియోజక వర్గాల్లో ముగిశాక మండల స్థాయిలో కూడా కీలక సమావేశాలు పెడతామని అన్నారు. దేశ సమైక్యత కోసం, రాహుల్ గాంధీనీ ప్రధాని చేసేందుకు..తెలంగాణ లోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందాం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి కే సీ ఆర్ కు వాత పెట్టారని, లోక్ స ఎన్నికల్లో నూ అదే గతి పడుతుందని ఎద్దేవా చేశారు.

రఘు రాం రెడ్డి కోసం అంతా శ్రమించాలని కోరారు.

రఘు రాం రెడ్డి కుటుంబానిది సేవా గుణం..: తుమ్మల

రామ సహాయం రఘు రాం రెడ్డి తండ్రి సురేందర్ రెడ్డి గతంలో నాలుగు సార్లు ఎం పీ గా, నాలుగు సార్లు ఎమ్మెల్యే గా ఎంతో సేవ చేశారని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలకు తనవంతుగా సేవ చేసేందుకే పోటీ చేస్తున్నారని తెలిపారు.

నేను ఔటర్ కాదు..లోకల్: రఘురాం రెడ్డి

కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి మాట్లాడుతూ.. తనది కూసుమంచి మండలం చేగొమ్మ స్వగ్రామం అని, రాజకీయ ప్రత్యర్థులు అంటున్నట్లు ఔటర్ కాదు అని..నేను లోకల్ అని తెలిపారు. ప్రజా సేవకే ఈ జీవితం అంకితం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రాష్ట్ర నాయకులు మువ్వా విజయ్ బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జెడ్పీ టీసీలు, ఎంపీ టీసీ లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కలెక్టరు ను కలసిన గ్రీన్ ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతులు



**సీ.కే న్యూస్ పెద్దపల్లి జిల్లా/ మంథని ఏప్రిల్ 26:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ నిర్వాసిత రైతులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలసి తమ గోడుని తెలియజేశారు. ప్రభుత్వం తమ త్యాగాలను గుర్తించి తమకు న్యాయం చేయాలన్నారు. ముప్పయి లక్షలకు పైగా మార్కెట్ విలువ ఉన్న రెండు పంటలు పండే తమ వ్యవసాయ భూములకు ప్రభుత్వం నష్ట పరిహారంగా ఆరున్నర లక్షలు ఇవ్వజూపుతుందని, తమ జీవనాధారమైన వ్యవసాయ భూములను కోల్పోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు తమ ఆవేదనను కలెక్టరు కు తెలియజేసారు. దీనికి కలెక్టరు ముజమ్మిల్ ఖాన్ స్పందిస్తూ ప్రభుత్వం ఇవ్వజూపే పరిహారం పట్ల ఏవైనా అభ్యంతరాలు ఉంటే రైతులు కోర్టు కు వెళ్ళి సమస్య ను పరిష్కరించుకోవాలని సూచించడం జరిగింది. ప్రభుత్వ అధికారిగా తమకు కూడా కొన్ని పరిదులుంటాయని, రైతుల కోసం తమ వంతు ప్రయత్నం తాము చేస్తామని రాజాపూర్ రైతులతో అన్నారు. అనంతరం రైతులు కలెక్టరు కి వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో రైతులు మాటేటి రవి, కన్నూరి లింగయ్య, మాటేటి శ్రీనివాస్, పోలవేనా భీమయ్య, పుల్లెల సుమన్, కావటి మల్లికార్జున్, కొక్కుల ఓదెలు పాల్గొనడం జరిగింది.

# శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో బండ లాగు బల ప్రదర్శన పోటీలు ప్రారంభం



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఏప్రిల్ 26 :** సూర్యాపేట జిల్లా మఠం పల్లి మండల కేంద్రంలోని శుభవార్త దేవాలయ మహోత్సవం పురస్కరించుకుని మఠం పల్లి మండల కేంద్రంలోని వివి హైస్కూల్ మైదానంలో 2 తెలుగు రాష్ట్రాల ఎద్దుల బండ లాగు బల ప్రదర్శన శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది ఈ పోటీలు 4 రోజులు కొనసాగుతాయని అధ్యక్షులు గాదె జయ భరత్ రెడ్డి తెలిపారు.ఇట్టి పోటీలు విచారణ గురువులు ఫాథర్ మార్టిన్ పసల ఆదూరి కిషోర్ రెడ్డి సంఘం అధ్యక్షులు గాదె జయ భరత్ రెడ్డి వివి హైస్కూల్ బ్రదర్ వినోద్ రెడ్డి సెంట్ ఆన్స్ పాఠశాల యాజమాన్యం సుపీరియర్ రూబీ హెచ్ ఎం సుజాత,చర్చి కమిటీ పెద్దలు బోయపాటి ఆంతోని రెడ్డి గొపు బాల్ రెడ్డి సంఘం సభ్యులు చర్చి కమిటీ పెద్దలు మరియు దాతలు శుక్రవారం ప్రారంభించారు. శుక్రవారం నాలుగు పండ్ల విభాగంలో 11 జతల ఎద్దులు పాల్గొనగా వారిలో గెలుపొందిన జతల బహుమతుల దాతల వివరములు 1వ బహుమతి 30 వేల రూపాయలు రాయుడు సుబ్బారావు గంగా పాలెం గ్రామం బల్లి కురవ మండలం బాపట్ల దాతలు కొమ్మారెడ్డి రాయపురెడ్డి వారు జ్ఞాపకార్థం వారి మనుమలు కొమ్మారెడ్డి అజయ్ రెడ్డి రంజిత్ రెడ్డి అభిలాష్ రెడ్డి 2వ బహుమతి 25వేల రూపాయలు పునాది శ్రీనివాస్ రెడ్డి గొల్ల విడిపి గ్రామం యఱ్ఱగొండ్ పాలెం మండలం ప్రకాశం జిల్లా దాత క్రీస్తు శేషులు గోలమారి దాసి రెడ్డి గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు కొలమారి జ్ఞాన్ రెడ్డి 3వ బహుమతి 20వేల రూపాయలు లింగా అంజయ్య చౌదరి గురజాల గ్రామం, మండలం పల్నాడు జిల్లా దాత క్రీస్తు శేషులు కండె శేషయ్య కనకమ్మ వార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఖండే వెంకటేశ్వర్లు 4వ బహుమతి 15వేల రూపాయలు మోదుగుల రాంరెడ్డి పెదపరిమి గ్రామం తుళ్ళూరు మండలం గుంటూరు జిల్లా దాత పుట్టం రెడ్డి అద్వేదిత రెడ్డి 5వ బహుమతి 10వేల రూపాయలు బెల్లం కొండా రమాయమ్మ ఎంపిపి,ఏటుకూరి శ్రీనివాస్ రెడ్డి పెదకూర గ్రామం మండలం పల్నాడు జిల్లా దాత శ్రీ సాయి తేజ ఎలక్ట్రికల్ మరియు శానిటరీ ప్రోపరేటర్ పిల్లుట్ల సాయిబాబా 6వ బహుమతి 8000 రూపాయలు జక్కిరెడ్డి చిన్న సుబ్బారెడ్డి ధర్మ పత్ని కోటి రత్నంరెడ్డి పాలెం గ్రామం మజెండ్ల మండలం పల్నాడు జిల్లా దాతలు తవిడ బోయిన నాగేశ్వరావు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతల లక్ష్మీనారాయణ ముదిరాజ్ సంఘం జాయింట్ సెక్రెటరీ 7వ బహుమతి 6000 రూపాయలు తోట శ్రీనివాస్ రావు కొప్పు రావూరు గ్రామం పెదకాకాని మండలం గుంటూరు జిల్లా దాత దైదరాయులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ మఠంపల్లి 8వ బహుమతి 6000 రూపాయలు మద్దేపు కోటిరెడ్డి కిష్ట పురం గ్రామం చింతల పాలెం మండలం వారు కైవసం చేసుకున్నారు దాతలు క్రీస్తు శేషులు కొండేటి నర్సిరెడ్డి లక్ష్మమ్మ వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు కొండేటి సైదిరెడ్డి.ఇట్టి పోటీల షీల్డ్ దాత ఈదర ప్రభాకర్ రెడ్డి ఇవ్వడం జరిగింది.ప్రతి రోజూ సాయంత్రం 4 గం నుండి 10 గంల వరకు ఫ్లడ్ లైట్ల వెలుగులో పోటీలు నిర్వహించడం జరుగుతుందని వ్యాఖ్యాత గా ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి 2 తెలుగు రాష్ట్రాల సుపరిచితులు కృష్ణా జిల్లా పెను మర్రా వాసి రామకృష్ణ వ్యవహరిస్తున్నారనీ శుభోదయం యువజన సంఘం అధ్యక్షులు గాదె జయ భరత్ రెడ్డి సంఘం సభ్యులు తెలిపారు..ఇట్టి పోటీలకు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి తిలకిస్తున్నారు.

# గుమ్మడిదొడ్డిలో గంజాయి పట్టివేత



**సి కె న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :**నిన్న మధ్యాహ్నం వాజేడు మండలం లోని గుమ్మడిదొడ్డి గ్రామ శివారు లోని శ్మశాన వాటిక వద్ద గల స్క్రాప్ సెగ్రిగేషన్ షెడ్ వద్ద ప్రభుత్వ నిషేదిత గంజాయి తీసుకవచ్చి త్రాగుతున్నారనే నమ్మదగిన సమాచారంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అక్కడికి వెళ్ళగా, ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనిపించగ, వారు మమ్మల్ని చూసి పారిపోవు ప్రయత్నం చేయగా, మేము అట్టి వ్యక్తులని అదుపులోకి తీసుకొనివారి వివరాలు అడగగా

1)కారం జయంత్,
2) కారం పవన్,
3)బోధెబోయిన వినయ్,
4)కారం కృష్ణ మనోహర్,
5)కారం శ్రీ రామ్, ,
6)మడకం పవన్.

అని తెలిపినారు. వారిని తనికి చేయగా, వారి వద్ద సుమారు 1%న్రస్త్ర% గంజాయి దొరికింది. ఈ ఆరుగురికి గంజాయి త్రాగే అలవాటు ఉందని అది త్రాగుట ద్వారానే అందరూ స్నేహితులు అయ్యారని, వారి ఆర్థిక అవసరాలు తీర్చుకొనుటకు గాను అప్పుడప్పుడు గంజాయి అధిక ధరకు అమ్మేవారు అని తెలుపినారు.

వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరములు
1) సుమారు 1%న్రస్త్ర% గంజాయి విలువ రూ. 25000/-
2) నీలి రంగు %=వఎఅ% స్మార్ట్ ఫోన్లు-02 విలువ రూ 20,000/-
3) ఎరుపు రంగు %=ఋశ్రీఎవ% స్మార్ట్ ఫోన్-01 విలువ 10,000/-

మొత్తం స్వాదీనం చేసుకున్న వస్తువుల విలువ: 55000/-.

పోలీస్ వారి సందేశం

యువత చేడువ్యసనలకు భానిసగా మారి బంగారు భవిష్యత్ పాడుచేసుకోవద్దు గంజాయి వంటి మత్తు పదార్థాలు సరపరా చేసిన, సేవించినా వారి పై కఠిన చర్యలు తీసుకుంటాము అని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.



## కావ్య థాపర్ మెస్మరైజింగ్ ఫోటోషూట్ స్టైలిష్ శోభను ఆవిష్కరించింది

# ఎన్టీఆర్, చరణ్ లకు జక్కన్న సెంటిమెంట్...!



టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఆర్ఆర్ఆర్ సినిమాలో ఎన్టీఆర్ మరియు రామ్ చరణ్ లు కలిసి నటించారు. ఇద్దరు స్టార్ హీరోలు కలిసి నటించడం టాలీవుడ్ లో సాధ్యం కాదు.. ఒక వేళ నటించిన కూడా చాలా గొడవలు అవుతాయి అని చాలా మంది చేసిన వ్యాఖ్యలు తప్పు అయ్యేలా ఆర్ఆర్ఆర్ సినిమా నిలిచింది.

రాజమౌళి ఏ ఒక్కరిని తక్కువ చేయకుండా ఇద్దరు హీరోలను కూడా అద్భుతంగా చూపించి రికార్డులు క్రియేట్ చేశాడు. రాజమౌళి దర్శకత్వంలో చేసిన ఏ హీరో అయినా తదుపరి కాస్త ఒడిదొడుకులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పుడు ఎన్టీఆర్, చరణ్ లు కూడా కాస్త ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నారు అనిపిస్తోంది. రామ్ చరణ్ గేమ్ చేంజర్ ప్రారంభించి చాలా కాలం అయ్యింది. కొన్ని కారణాల వల్ల సినిమా వాయిదాల మీద వాయిదాలు పడుతూ వస్తోంది. ఈ ఏడాదిలో అయినా విడుదల అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరో వైపు ఎన్టీఆర్, కొరటాల శివ సినిమా సుదీర్ఘ ఎదురు చూపుల తర్వాత మొదలయింది. ఏప్రిల్ లో విడుదల అవ్వాల్సిన దేవర అక్టోబర్ కి వాయిదా పడింది.

ఆర్ఆర్ఆర్ తర్వాత ఇద్దరు హీరోల సినిమాలు కూడా అదుగో ఇదుగో అన్నట్లుగా వాయిదాల మీద వాయిదాలు పడుతున్నాయి. ఆ సినిమాల విషయం పక్కన పెడితే ఎన్టీఆర్ దేవర సినిమాలో జాన్వీ కపూర్ తో జత కట్టాడు. ఇప్పుడు రామ్ చరణ్ కూడా తన బుచ్చిబాబు సినిమా కోసం జాన్వీ కపూర్ ను లైన్ లో పెట్టాడు. ఆర్ఆర్ఆర్ సినిమా చేసిన పుణ్యమా అని ఈ ఇద్దరు హీరోలకు జక్కన్న సెంటిమెంట్ రిపీట్ అవుతుంది. అంతే కాకుండా చాలా విషయాల్లో ఇద్దరికి ఒక్కటే జరుగుతుంది. ముందు ముందు ఈ స్నేహితులు మరెన్ని విషయాల్లో పోలికలతో ముందుకు వస్తారో చూడాలి.

# నెక్లెస్ పై శిఖర్ పేరు.. జాన్వీ లవ్ అధికారికం!



అతిలోక సుందరి శ్రీదేవి నటవారసురాలు జాన్వీ కపూర్ కెరీర్ జర్నీ, వ్యక్తిగత జీవితం గురించి ప్రజలకు తెలుసు. ఓవైపు కెరీర్ పరంగా బిజీగా ఉంటూనే ప్రియుడు శిఖర్ పహారియాతో షికార్లు చేస్తోంది ఈ బ్యూటీ. ఇప్పటికే ఈ జంట ప్రేమాయణం గురించి చాలా చర్చ సాగుతోంది. ప్రస్తుతం జాన్వీ దేవర షూటింగ్ కోసం గోవాలో బిజీగా ఉంది. బుచ్చిబాబు సన దర్శకత్వంలో రామ్ చరణ్‌తో మరో ప్రాజెక్ట్ %=జ%16 కూడా లైన్‌లో ఉంది. ఇంతలోనే శిఖర్ తో జాన్వీ ప్రేమాయణం గురించి మరోసారి ఆసక్తికర చర్చ సాగుతోంది. శిఖర్ పహారియా ప్రముఖ రాజకీయ నాయకుడు సుశీల్ కుమార్ షిండే మనవడు. జాన్వీ-శిఖర్ గతంలో రిలేషన్ షిప్‌లో ఉన్నారని, అది గత ఏడాది ముగిసిందని కథనాలొచ్చాయి. కానీ ఆ ఇద్దరూ తిరిగి కలిసాక మళ్లీ ప్రేమ ఊపందుకుంది. ఈ యువజంట తరచుగా కలిసి కనిపిస్తారు. జాన్వీతో విదేశాలకు షికార్ వెళ్లాడు. జాన్వీ తండ్రి బోనీ సోదరుడు అర్జున్ కపూర్‌లకు అతడు సన్నిహితుడు. వారితో కూడా పార్టీల్లో పోజులిచ్చాడు. ఈ సంవత్సరం ప్రారంభంలో కాఫీ విత్ కరణ్‌లో, జాన్వీ తన స్పీడ్ డయల్ లిస్ట్‌లో అనుకోకుండా శిఖర్‌ని 'షికు'గా వెల్లడించి నాలుక కరుచుకుంది. ఇంతలోనే బోనీ కూడా శిఖర్ తమ కుటుంబంతో ఉంటే చాలా సౌకర్యంగా ఉంటుందని వ్యాఖ్యానించి అగ్నికి ఆజ్యం పోసాడు.

ఇప్పుడు మరోసారి జాన్వీ ధైర్యంగా శిఖర్‌తో తన సంబంధాన్ని ధృవీకరించింది. తన తండ్రి తాజా ప్రొడక్షన్ 'మైదాన్' స్క్రీనింగ్‌కు హాజరైన జాన్వీ 'శిఖు' అని రాసిన కస్టమైజ్డ్ నెక్లెస్‌ను ధరించింది. వెన్యూ వద్ద తెల్లటి ప్యాంట్‌సూట్‌లో జాన్వీ మెరుపులు మెరిపించింది. అయితే ఈ నెక్లెస్ ఈవెంట్‌లో చర్చనీయాంశంగా మారింది. అభిమానులు శిఖర్ పై ఇలా బహిరంగంగా ప్రేమను కురిపించిన జాన్వీని మెచ్చుకుంటున్నారు. వారి సంబంధాన్ని అధికారికంగా నిర్ధారించినట్టేనని భావిస్తున్నారు.



## మలేషియా లో సమంత బికినీ బ్లిస్